ANDHRA JYOTI, Vijayawada, Regd. No. H. 543

12/053

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై	పోస్టు ద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 8 :: సంచిక 269 | విజయవాడ, ఏప్రిల్ 1, 1968 సోమవారం | 6 పేజీలు 12 పైసలు

కొత్త రెండు రూపాయల నోట్లు: రిజర్వుబ్యాంకు నిర్ణయం

బొంబాయి, మార్చి 31 — ఇండియా రిజర్వు బ్యాంకు త్వరలో కొత్త రెండు రూపాయల నోట్లను జారీ చేయనున్నది. వాటిపై ఇప్పటి గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా సంతకం వుంటుంది. ఇంతకు మునుపు తక్కిన అన్ని విషయాలలో కొత్తనోట్లు పాతవాటిని పోలి వుంటాయి.

అలహాబాద్ వద్ద రైలు ప్రమాదంలో 18 మంది దుర్మరణం

భర్వారి స్టేషన్‌లో ఆగివున్న ప్యాసింజర్‌ను గూడ్సుబండి ఢీకొనగా 11 మందికి తీవ్ర గాయాలు

సిగ్నల్‌ను అతిక్రమించి ప్రయాణాన్ని సాగించిన దుష్ఫలితమని రైల్వే వర్గాల భావన

అలహాబాద్, మార్చి 31 —

ఇక్కడికి సుమారు 37 కిలోమీటర్ల దూరంలో వున్న భర్వారి రైల్వే స్టేషన్‌లో నిన్న రాత్రి ఆగివున్న ఆగ్రా-అలహాబాద్ ప్యాసింజర్ రైలును వెనుకవైపునుంచి వచ్చిన ఒక ఎలెక్ట్రిక్ గూడ్సు ట్రెయిన్ ఢీకొనగా సంభవించిన ఘోర ప్రమాదంలో 18 మంది మరణించినట్టు, 11 మంది తీవ్రంగా గాయపడినట్టు తెలియవచ్చింది.

దుర్గతిలోనైన ప్యాసింజరు రైలు అలహాబాద్ వెళుతున్నది.

మరణించినవారిలో గూడ్సు ట్రెయిన్ డ్రయివర్, ముగ్గురు ఫైర్‌మెన్, ముగ్గురు ఎల్లలతో ఎగా కొమ్మడుగురు రైల్వే ఉద్యోగులు వున్నారు.

ఇంకా రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలలో చిక్కుకొన్న క్షతగాత్రులు కనిపించవచ్చునని భయపడుతున్నారు.

గూడ్సు బండి డ్రయివర్ సిగ్నల్‌ను అతిక్రమించి, ప్రయాణాన్ని కొనసాగించినట్టు ఉత్తర రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

అధికారులైన ప్రజలకు సహాయంగా గ్రామస్థులు ఇప్పటికే రైల్వే అధికారులకు తగు ఏర్పాట్లు చేశారు.

నార్తరన్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ సి. సాహే, ఇతర ఉన్నతాధికారులు దుర్వార్త అందగానే స్పెషల్ రైలులో బయలుదేరి హుటాహుటిని ప్రమాద స్థలికి వెళ్ళారు.

కాన్పూరు నుంచి అలహాబాద్ వస్తున్న ప్యాసింజరు రైలు భర్వారి స్టేషన్‌లో ఆగి వుండగా పొరపాటువల్ల వచ్చిన గూడ్సు ట్రెయిన్ దాన్ని ఢీకొన్నదని, ప్యాసింజరు రైలులోని రెండు పెట్టెలు తునాతునకలైనవని ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

ఇక్కడినుంచి డాక్టరు అధికారులతో వెళ్ళిన ఒక స్పెషల్ రైలు ప్రమాద స్థలికి బయలుదేరి వెళ్ళింది.

దుర్గతిలోనైన ప్యాసింజర్ రైలు నిన్న రాత్రి ఎనిమిది గంటలకు అలహాబాద్ జంక్షన్ చేరుకొనవలసి వున్నది.

ఒక వన్టు క్లాస్ పెట్టె, రెండు థర్డ్ క్లాస్ పెట్టెలు ప్రమాదానికి లోనైనాయి.

ప్యాసింజర్‌తో ఢీకొనగా గూడ్సుబండి ఇంజన్, రెండు బ్యాగన్‌లు ఒత్తిడికి తట్టుకొనలేక పక్కకు తిరిగి, పాటుపారం మీద పడిపోయాయి. వగైరా.

ఢిల్లీలో కేంద్ర రైల్వే పరిశోధనా సంస్థ సమావేశంలో ప్రసంగిస్తున్న రైల్వేమంత్రి శ్రీ పూనచా

"పార్టీలు మార్చిన శాసనసభ్యులకు ఎట్టి పదవులను ఇవ్వరాదు"

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిశోధక విభాగం సూచన

న్యూఢిల్లీ, మార్చి 31 —

దేశంలో రాజకీయ పార్టీల మార్పిడిని పూర్తిగా నిరోధించలేకపోయినా కనీసం తగ్గించే నిమిత్తం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన పరిశోధనా విభాగంవారు త్రిసూత్ర కార్యక్రమాన్ని సూచించారు.

ఆ సూత్రాలు ఇవి:

1. పద్యులు చీటికి మాటికి పార్టీలను మార్చివేయకుండా శాసనపరమైన రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరపవలసిందని కోరే హక్కు ప్రధానికి లేదా ముఖ్యమంత్రికి వుండాలి.

2. పార్టీలు మార్చినవారిని శాసనం ద్వారానాని సంప్రదాయం గాని పదవులలో వుండడానికి అనుమతించరాదు.

ఏపార్టీకి చెందని శాసనసభ్యుడుగాని ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగాని పార్టీ మారే ముందు తన సభ్యత్వానికి రాజీనామా చేసి, తాను ఏ పార్టీలో చేరదలచాడో ఆ పార్టీ టికెట్టుపై తిరిగి ఎన్నికయ్యేవరకు కొత్త పార్టీలో కి అయనను తీసుకొనరాదు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను మంత్రుల సంఖ్యకు పరిమితి విధించాలి. ఈ పరిమితి అన్ని రాజకీయపక్షాల మధ్య అంగీకారం కుదుర్చుకొనడం ద్వారా నిర్ణయించాలి.

3. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేయడానికి లేదా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి మరొక పార్టీ వారిని తమ పార్టీలో చేర్చుకొనేనిమిత్తం శాసనసభ్యులకు పదవులివ్వగలమని వాగ్దానం చేయరాదు.

పార్టీలు మార్చినవారి సభ్యత్వం కోల్పోవడానికి లేదా తిరిగి ఎన్నిక కావాలన్న నిబంధన చేయకపోయినప్పటికీ ఈ మూడు సూత్రాలను అమలుజరిపితే ఇటువంటి సూత్రాలు కావలసిన పార్టీల మార్పిడి దోషాలను అరికట్టవచ్చునని పరిశోధన విభాగంవారు తెలియజేశారు.

ఈ సమస్యను గురించి ఉన్నత స్థాయి సమావేశం జరిగినట్లయితే ఇటువంటి సూత్రాలను అమలుజరిపే విధానాలను వివరిస్తూ పరిశోధనా

1968 ఏప్రిల్ 1 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
చైత్ర శుద్ధ తదియ
తదియ : ఉ॥ 10.52 తరణి : సా॥ 4.09
వర్జ్యం : తె॥ 5.38 నుంచి

1968 ఏప్రిల్ 2 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
చైత్ర శుద్ధ చవితి
చవితి : పగ 1.29 కృత్తిక : రా॥ 7.06
కే. వర్జ్యం : ఉ॥ 7.21 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మన చలన చిత్రాలు

చలన చిత్రాలలో కళాత్మక, నైతిక ప్రమాణాలను గురించిన మీమాంస ఈ మధ్య కొంత ఎక్కువగా వినవస్తున్నది. ప్రమాణాలు పడిపోతున్నవని, ప్రజలను సాంఘికంగా చైతన్యవంతులను చేయడానికి బదులు మన చిత్రాలు వినోదం పేరుతో అసభ్యతను ప్రోత్సహిస్తున్నవని సినిమా పరిశ్రమ పెద్దలివారు విమర్శించడం చాలా కాలంగా జరుగుతున్నదే.

కాని, ఇప్పుడిప్పుడు పరిశ్రమలోనివారు కూడా ఈసమస్యపై ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రముఖ నటీనటులు, నిర్మాతలు మొదలైన వారు పయితం ప్రమాణాల విషయమై అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఈ విధమైన మీమాంస పరిశ్రమలోనే బయలుదేరడం మెచ్చదగిన మాదనే.

ఈ నాటి పెక్కు చలనచిత్రాలలో అశ్లీలం, అసభ్యత పూర్వకంటె ఎక్కువైందని చాలమంది అభిప్రాయపడుతున్నా, దాన్ని తొలగించే ఉపాయం మాత్రం ఎవరికి గోచరించడం లేదు. చలనచిత్రం కళే కాక, వ్యాపారమే కనుపోను చిత్ర నిర్మాణ వ్యయం పెరుగుతున్నది. కొన్ని లక్షల పెట్టుబడితో నిర్మించే చిత్రానికి మరికొన్ని రెట్ల ధనం వస్త్రేకివ్వ పెట్టబడి గిట్టుబడి కాదు. అందుచేత ప్రజలను విశేషంగా ఆకర్షించడానికి సెక్సు, క్రైం వంటి వాటిని చొప్పించడం జరుగుతున్నదని చెబుతున్నారు. ఇంతేకాక మన చలన చిత్రాలపై అసభ్య దృశ్యాలతో కూడిన అమెరికన్ చిత్రాల ప్రభావం కూడా పడుతున్నది. వాటిని ప్రదర్శించడానికి మన దేశంలో స్వేచ్ఛయిస్తూ, మన చలనచిత్రాలు మాత్రమే మరొక విధంగా వుండాలని కోరడం సబబా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

ఉన్నతశ్రేణి కల చిత్ర నిర్మాతలు మనకు లేకపోలేదు. కాని, చౌకబారు వినోదంతో కూడిన చిత్రాలు ఒకప్రక్క విశేషధనం అరించుకుంటూ వుండగా, వాటికి భిన్నమైన ధోరణిలో చిత్రాలు నిర్మించి నష్టపోవడం దేనికనే భీతి అట్టివారికి సహజంగానే కలుగుతున్నది.

అన్ని చిత్రాలు అత్యున్నత స్థాయిలో వుండాలని కోరడం వృథాయే ఎన్నిజాగ్రత్తలు తీసుకున్నా, తక్కువస్థాయి చిత్రాలు అసలే రాకుండా అరికటడం ఎవరికీ సాధ్యం కాదు వాటిని విమర్శిస్తూ కూర్చోవడం కంటె ఉన్నత ప్రమాణాలుకల చిత్రాలు హెచ్చుగా రావడానికి తగు వాతావరణం పరిశ్రమలో కల్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యత కూడా చాలా వున్నది. "పథేర్ పాంచాలి" వంటి అంతర్జాతీయ ఖ్యాతిపొందిన చిత్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ధనసహాయం లేనిదే ఆనాడు బయటికి వచ్చేదేకాదు. ఉత్సాహవంతులు, ఆదర్శవాదులు అయిన చిత్ర నిర్మాతలకు ప్రభుత్వం సహాయం యాలి. ఏదో ఒకటి, అరా చిత్రానికి ఏ అయిదారేళ్ళకో ఒకసారి చేస్తే చాలదు. ఎప్పటికప్పుడు ఇట్టి సహాయం అందుతూవుండాలి. అది లభించినప్పుడు ఆదర్శవాదులైన నిర్మాతలు ఇతరులతో పోటి ప్రమేయం లేకుండా ఉన్నతశ్రేణి, ఉత్తమాభిరుచులతో కూడిన చిత్రాలు నిర్మించడానికి ప్రయత్నించడమైనా జరుగుతుంది. ప్రజలపై అపార ప్రభావం కలిగిన చలనచిత్రాలపై ఈ మాత్రం శ్రద్ధను ప్రభుత్వం వహించడం అనుచితం కాబోదు.

ప్రతి సంవత్సరం వెలువడే చిత్రాలలో కనీసం ఏమూడో వంతులైనా ఉన్నత ప్రమాణాలు కలిగినవి వుంటే వాటి ప్రభావం ఇతర చిత్రాలపైన, ప్రేక్షకులపైన తప్పకుండా వుంటుంది.

పాడి పంటలు

రకరకాల పంటలు — రైతులకు కొన్ని ముఖ్యమైన సలహాలు

వేట తూములోనూ, తోట తూములోనూ సులభంగా కలువును తీసి, మట్టిలో కలవడానికి తోడ్పడే మేలిరకం సాధనాన్ని కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాల వర్క్‌షాప్‌వారు తయారు చేశారు. ఈ సాధనం వాడితే కలువు తీయడానికయ్యే ఖర్చు మిగులుతుంది.

ఈ సాధనాన్ని పొలంలో తోలినప్పుడు, దీని ముందు చక్రం వేలన దీర్చుతుంది. దీని మధ్యవున్న పొరలు కలువుమొక్కలను వేళ్ళతో పెకలిస్తాయి. ఆ వెంటనే పెకవున్న వదునైనక త్తిభాగం వేలను కదిలించి కలువుమొక్కలు మట్టితో కలిసిపోయేటట్టు చేస్తుంది.

ఈ సాధనం ధర 50 రూపాయలు.

అధిక దిగుబడినిచ్చే కొత్త టొమాటో రకం

సాధారణంగా ఏ టొమాటో రకమయినా హెక్టేరుకు 30 నుంచి 50 క్వింటాళ్ళు వరకు పండ్లనిస్తుంది, కాని 'కో - 1, కల్యాణ్‌పూర్' అన్న రకం 37 నుంచి 60 క్వింటాళ్ళు వరకు పండ్లనిస్తుంది. ఈ క్రొత్త రకపు పండ్లు పెద్దవిగా, నున్నగా, గుండ్రంగా వుంటాయి. ఇవి గుత్తికి 6-8 కాయలున్న పండుకాయి.

"కో - 1 కల్యాన్‌పూర్" టొమాటో మొక్క పొట్టిగావుంటుంది. కొంత వేలమీద ప్రాకుతుంది. కాబట్టి ఈ మొక్కలకు ఊత లక్కరలేదు. పూర్తిగా పండిన తర్వాత కూడా ఈ పండ్లు మొక్కనుండి రాలి పడిపోవు. కనుక ఈ పండ్లను కాస్త ఆలస్యంగా కోసినా పరవాలేదు.

ఈ కొత్త టొమాటో రకం 135 రోజుల పైడు. ఇది 50 రోజులలో పూతకు వస్తుంది. 90 రోజులలో కోతకు సిద్ధమవుతుంది. 40 రోజులదాక పండ్లను కోయవచ్చు.

ఈ రకాన్ని జనవరి - ఏప్రిల్ మధ్యగాని, జూన్ - జూలై నుంచి సెప్టెంబరి - అక్టోబరి మధ్యగాని, అక్టోబర్ - నవంబర్ నుంచి జనవరి - ఫిబ్రవరి మధ్యగాని నాటించవచ్చు.

ఎక్కువ ఎరువు నిచ్చే కొత్త వెంపలి

వచ్చియాకు ఎరువునిచ్చే వెంపలి మద్రాసు రైతులకు కొత్త ఏమీకాదు. కాని ఇదివరకటి కన్నా ఒకటిన్నర రెట్లు అధికంగా వచ్చియాకు ఎరువు నివ్వగల కొత్త వెంపలి వారికి ఇటీవలే పరిచయమయింది.

వర్షాధారంతోనయినా, నీరుపెట్టి నాటినా త్వరలో ఏపుగా పెరిగే ఈ కొత్త వెంపలి ప్రయోగాలలో హెక్టేరుకు 18 000 కిలోల వచ్చియెరువు నిచ్చింది.

బహువార్షికమైన ఈ వెంపలి విత్తనాలు పాడవకుండా 18 నెలలపాటు నిల్వ వుంటాయి.

కొండం తొలిచే పురుగును ఇలా అరికట్టండి

హెక్టేరుకు 2.5 కిలోల చొప్పున లిండేన్ లేదా ఎండ్రిన్ గుళికలను పరిపైడుకు పిట్టే వీటిలో కలిపితే కాండం తొలిచే (తెల్లకంకి) పురుగు బాగా అరికట్టబడుతుంది - అని కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల వారు తెలియజేస్తున్నారు.

లిండేన్ లేక ఎండ్రిన్‌ను ఇలా పిట్టలో కలపడం చాలా సులువైన పద్ధతి. దీనికై ప్రత్యేకంగా పనీ అద్దు చేయనక్కరలేదు. ముందును పొడిగాగాని, తడిగా గాని చల్లడంకన్నా ఈ పద్ధతి మైరైనది, సురక్షితమైనది.

ఇలా మందు కలిపిన పిట్టని పరిపాడలో కొన్ని రోజులపాటు నిలవకట్టడంవలన మంచి ఫలితం లభిస్తుంది.

కాండం తొలిచే పురుగు పరికడితే పహాణంగా

ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో హెచ్చు దిగుబడి నిచ్చే గోధుమ వంగడం

పరిపైడు దిగుబడి పెరుగుతుంది.

ఏడాది పొడవునా పళ్ళగాసం ఇచ్చే అవిసె

అవిసె పుష్టికరమైన పళ్ళగాసం అని రైతులందరికీ తెలుసు. కాని పళ్ళగాసం కిమిత్తమై అవిసెను చాలా కొద్దిమంది మాత్రమే పెంచుతారు. 40, 50 అవిసెచెట్లు గనుక పెంచితే అవి ఒక ఎద్దుకు ఏడాదీ పొడవునా కావలసిన గ్రాసాన్ని ఇస్తాయి.

ఈ విధంగా సంవత్సరం పొడవునా పళ్ళగాస కిమిత్తం, మద్రాసు దగ్గర మాధవరం పాలకాలవి వద్ద పెంచి చూడగా, అది చాలా లాభకారిగా తేలింది. ఈ కాలవీలో గట్లు వెంబడి పిత్తనాలను చల్లి అవిసెను పెంచారు. మొదటిపారిగా అరునెలల తర్వాత (ఆకులను) పళ్ళగాసాన్ని కోశారు. అటు పిమ్మట 40 దినాల కొకసారి చొప్పున కోశారు.

సరికొత్త మిరియం ఇచ్చే దిగుబడి అధికం

"వన్నియూర్ -1" అన్న సరికొత్త రకపు సంకర మిరియం ఇప్పటి రకాలకన్నా వాలుగు రెట్లు ఎక్కువ దిగుబడి నిస్తుంది. దీనిని కేరళలో వున్న వన్నియూరినందు గల మిరియాల పరిశోధనాలయంవారు సృష్టించారు.

మామూలుగా ఒక మిరియపు తీగ 1.75 కిలోల మిరియాలిస్తుంది; వన్నియూర్ -1 రకం తీగ 7.5 కిలోల మిరియాలిస్తుంది. ఇది చాలా ప్రాకుతుంది. వడకు బాగా తట్టుకుంటుంది: ఎక్కువ మిరియపు పండ్లను కలిగివుంటుంది.

మిరియాలు పండించే ప్రాంతంలో వర్షాలు ఏడే చోట్లా ఈ కొత్త రకాన్ని కాస్త పిన రైతులందరికీ అందించడానికి కృషి జరుగుతుంది.

నత్రజనినీ, భాస్వరాన్నీ ఇవ్వగల కొత్త రసాయనిక ఎరువు

"డై అమ్మోనియం ఫాస్ఫేటు" అన్న పరికొత్త రసాయనిక ఎరువు నత్రజనినీ, భాస్వరాన్నీ ఇస్తుంది.

ఈ కొత్త ఎరువులో 18 శాతం నత్రజని, 46 శాతం భాస్వరమూ వున్నాయి. 18 కిలోల నత్రజనీ, 46 కిలోల భాస్వరాన్ని ఇవ్వగల 100 కిలోల డై అమ్మోనియం ఫాస్ఫేట్ వెల వంద రూపాయలుంటుంది. ఈ మాత్రపు నత్రజనినీ, భాస్వరాన్నీ, అమ్మోనియం సల్ఫేట్ ద్వారాను — సూపర్ ఫాస్ఫేట్ ద్వారాను అందించాలంటే రైతు ఇంకా ఎక్కువ ఖర్చుచేయవలసి వుంటుంది.

ఇతర ఎరువుల మిశ్రణాలనుండి తీసుకునేదానికన్నా ఎక్కువ భాస్వరాన్ని పైడు డై అమ్మోనియం ఫాస్ఫేటు ను చిగ్రహిస్తుంది. ఈ కొత్త ఎరువు పీటిలో కలుగుతుంది, కనుక దీనిని దుక్కిలోను, పైడు దశలోను సులభంగా వాడవచ్చును. కాని ఈ ఎరువును విత్తనాలకు తగిలేట్టు వేయరాదు దీనిని విట్టిపు ఎట్టిపుగా వేయాలి.

కాని పైరుకు భాస్వరమున్ను నత్రజని ఎక్కువ కావాలి, కనుక దీనితోపాటు ఇంకేదయినా నత్రజని ఎరువును వాడాలి.

కేవలం దోరి మైట్ కలవని ఎరువులతోపాటు డై అమ్మోనియం ఫాస్ఫేటును కలిపి ఎరువుల మిశ్రణాలను తయారు చేయవచ్చు.

మాగాణి వారిచే మెట్టగ్రామం దత్తత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, మార్చి 31— పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా ఉండ్రాజవరం మాగాణి గ్రామం, ఈ గ్రామీణులు దుర్భిక్షానికి గురయిన ఒక మెట్ట గ్రామాన్ని దత్తతగా స్వీకరించి సుమారు ఆయిదు వేల రూపాయలను ఆ గ్రామంలో వెచ్చించడానికి నిశ్చయించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడి ఈ ఏర్పాటుపట్ల తమ హర్షం వ్యక్తంచేసారు. ప్రతి మాగాణి గ్రామం ఒక్కొక్క మెట్ట గ్రామాన్ని 'దత్తు' తీసుకొని, అక్కడి దుర్భిక్షాన్ని నివారించడానికి కృషిచేయవలసి తగువని సూచించారు

తమ స్వగ్రామమైన ఉండ్రాజవరంలో జనసమర్థులు శ్రీ గన్నమనేని సత్యనారాయణమూర్తి ఈ 'దత్తు' ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

సహకార వ్యవసాయ క్షేత్రాలపునర్నిర్మాణం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, మార్చి 31— సహకార వ్యవసాయ సంఘాలను గుణాత్మకాభివృద్ధి చెందడానికి అనువుగా పునర్నిర్మించాలని కేంద్ర పభుత్వం రాష్ట్ర పభుత్వాలకు సూచించింది.

దేశంలో ప్రస్తుతం 8250 కి పైగా సహకార వ్యవసాయ క్షేత్రాలు వున్నవి. ఈ సంఘాలలో అన్నింట కలిపి మొత్తం దాదాపు రెండు లక్షలమంది సభ్యులున్నారు. ఈ సంఘాల కింద పదకొండు లక్షల ఎకరాల భూమి ఉన్నది.

ఎంపికలు ఎర్పాటు చేయబడినాయి. వ్యవసాయ పారిశ్రామిక రంగానికి ఆర్థిక సహాయం అ రంగంలో వస్తువుల ఉత్పత్తి, సంపదిణీ మొదలైన బాధ్యతలన్నిటిని ఈసంస్థలు నిర్వహిస్తాయి. సంపదిణీ, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాల విషయంలో అద్దె, కొనుగోలు పథకాలకు ప్రాముఖ్య మివ్వబడుతున్నది. కెటారీ -2711 ట్రాక్టర్ల సంపదిణీ బాధ్యత పూర్తిగా వ్యవసాయ పరిశ్రమల సంస్థకు వదిలివేయబడింది. ఈ సంస్థలకు మూలధనాన్ని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు దాదాపు సమానంగా సమకూరుస్తాయి. త్వరలో ఎక్కువ రాష్ట్రాలలో ఇటువంటి సంస్థలు ఏర్పాటుచేయబడవచ్చును. వ్యవసాయ కార్యకలాపాలు మొదలైన పనులు విషయంలో సమర్థతతో పనిచేసే యంత్రాలను, పరికరాలను అధికంగా వినియోగించడంలో ఈ వ్యవసాయ పరిశ్రమల సంస్థ దోహదకారి కాగలదని అశించబడుతున్నది.

ట్రాక్టర్లకు, వ్యవసాయ యంత్రాలకు ఇతర పరికరాలకు విస్తృత మొత్తం చెల్లించే ప్రాతిపదిక మీద అద్దెకు తీసుకోడానికి అవకాశం కలిగేదనుకొనగా దానివస్తు కేంద్రాలను ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. పంపుసెట్లు, ట్రాక్టర్లు మొదలైన వాటికి మరమ్మతులు మొదలైన సేవ జరపడానికి కేంద్రాలను యేర్పాటు చేయడానికి పథకాలు రూపొందించబడినాయి. ఉత్పత్తి పెంచడానికి సమర్థవంతమైన పద్ధతులను రైతులు అనుసరించేటట్లు ప్రోత్సహించడమే ఈ పథకాల ఏర్పాటు చేయడంలో ఉద్దేశం.

వ్యవసాయోత్పత్తి, విక్రయసౌకర్యాలు, భూమి అభివృద్ధి మొదలైన వాటిని పరస్పర సమకూర్చుటను ఉద్దేశించి వ్యవస్థను విస్తృతపరచడం పరికరకాలకు ఎరువులు అందేటట్లు చేయడం జరిగింది. సహకార పరపతి సంస్థలను బలపరచడం. వాటికి ఆర్థికంగా సహాయం సమకూర్చడం జరుగుతున్నది. సహకారపరపతి సంస్థలద్వారా క్రమక్రమంగా అధికంగా పరపతిసమకూర్చబడుతున్నది. వ్యవసాయ పెట్టుబడులకు పరపతి సమకూర్చే విషయంలో కూడా అభివృద్ధి సాధించబడుతున్నది. 1968 లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎగ్రికల్చరల్ రిసైనాన్స్ కార్పొరేషన్ వ్యవసాయాభివృద్ధికి సహాయపడుతున్నది.

ఇప్పుడు భారతదేశంలో రైతుల పరిస్థితి బాగా మారిపోయింది. ఎంతో మెరుగుపడింది. ఇప్పుడు వారు తలవంచుకొని దీనులుగా కనపించనవసరంలేదు. ఎప్పుడు వారు పోరాటానికి వెనుతిరుగు, పారు నిరుకు ఈ రోజునే వారికి పోరాటం కొనసాగించడానికి మంచి అయుధాలు సమకూరుతున్నాయి.

పంట కోత యంత్రాలు

వ్యవసాయం చేయాలంటే వెన్నెముక బలం, కండపుష్టి ఉండాలని అంటుంటారు. తరతరాలుగా ఈ మాట వాడుకలో ఉన్నది. పిత్తనాలు చల్లడం మొదలు దున్నడం ఎరువులు పెట్టడం, వడకోత, నూర్పిడి దాకా చేతులతో చేయవలసిన పనులే అన్నీ. సాంకేతిక విప్లవం వచ్చిన నాటినుంచి ముఖ్యంగా అమెరికాలో అనేక రకాల వ్యవసాయపు పనులకు యంత్రాలను ప్రవేశపెట్టడం జరిగింది. అమెరికాలో వ్యవసాయ ప్రగతికి ఈ యంత్రాలే చాలవరకు కారణం. ఇటీ యాంత్రిక వ్యవసాయం ద్వారా నేడు అమెరికన్ కర్షకుడు 39 మందికి సరిపోయే ఆహారం పండించ గల్గుతున్నాడు.

పంట కోతకు యంత్రాలను ఉపయోగించడం చాలా క్లిష్టమైన కార్యం అయినప్పటికి ఇటీవలి సంవత్సరాలలో ఈ విషయంలో కూడా గొప్ప అభివృద్ధి సాధించడం జరిగింది. నేడు అమెరికన్ వ్యవసాయ క్షేత్రాలలో పండ్లు, కూరగాయలు కాయడానికి, ద్రాక్ష గుత్తులు కాయడానికి, దుంపలలోని పంట కాయలు బయటికి తీయడానికి, దుంప కూలను ఏరడానికి రకరకాల యంత్రాలు, రకరకాల సైజులలో ఉన్నాయి.

ఉక్కు నాగలి, అడ్డిగపు యంత్రం, కోత యంత్రం, ధాన్యం విత్తైటకుపయోగపడు సీడర్, పెట్రోలు ఇంజను, ట్రాక్టరు, దానంతట అదే అన్ని పనులు చేసే గొర్రుమ యంత్రం, వత్తి కొసే యంత్రం, మొక్క జొన్న కండెలు కోసే యంత్రం వంటి రకరకాల వ్యవసాయ యంత్రాలను గురించి అమెరికా వ్యవసాయశాఖ అధికారి ఒకరు చెబుతూ, వ్యవసాయంలో చేసే ప్రతి పనికి యంత్రాన్ని ఉపయోగించే కాలం త్వరలోనే రాగలదని అన్నారు.

పంట కోతలు తక్కువలో కూడా వ్యవసాయ కూలీల కొంత పెడగుతున్ను కొలది, కూలీల వేతనాల స్థాయి పెడగుతున్ను కొలదీ పండ్లు, కూరగాయ కోతలు అనాముడు యంత్రాల మీదనే ఆధారపడవలసి వస్తున్నది.

యంత్రాల ద్వారా కోతలకు సంబంధించిన పనులు నిర్వహించినప్పుడు తగినంత లాభం వచ్చేటట్లయితే రైతులు తప్పకుండా యంత్రాలు కొనుక్కుంటారు. సాధారణంగా కొనుక్కునే వాళ్ళున్నారు. ఉమ్మడిగా కొనుక్కునే వాళ్ళున్నారు. అద్దెకు తీసుకొనేవాళ్లు ఉన్నారు. అయితే సన్నకారు రైతులు మాత్రం కూలీలతోనూ, పొలంగానూ కోసుకొంటారు.

ఇలా కొత యంత్రాలు వినియోగించే రైతులు తమ వ్యవసాయ వ్యాపారంలో తగినంత డబ్బు పొదుపు చేసుకొంటున్నట్లు చెబుతున్నారు. యంత్రాలతో రోజూ ఎక్కువ ఎంత కోయవచ్చు, తక్కువ వ్యయం అవుతుంది వంటి వివరాలు ఇందులో ఉండవు. ఉదాహరణకు యంత్రంతో ఒక్క టొమాటోలు కోయడానికి 9.84 డాలర్లు ఖర్చు అవుతుంది. అదే చేతితో కోయాలంటే 17.11 డాలర్లు ఖర్చు అవుతుంది.

టొమాటోలు కోసే యంత్రం రావడంతో కాలిఫోర్నియా ప్రాంతపు టొమాటో పరిశ్రమలో గొప్ప విప్లవంవచ్చింది. ఎటా 800 పైచిలుకు యంత్రాలు ఆ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 31,20,000 టన్నుల టొమాటాలలో సుమారు 80 శాతం యంత్రాల ద్వారానే కోత జరుగుతుంది. ఈ పంట విలువ 12 కోట్ల 51 లక్షల డాలర్ల పైచిలుకు. అనేక మంది రైతులకు ఈ యంత్రాలు కోత ఖర్చులను తగ్గించి పనిని సులభం చేసినవి. అందులు మరొక కొత్త రకం యంత్రం తయారయినది. ఈ యంత్రాన్ని ప్రవేశపెట్టినప్పుడు రోజుకు ఇది 200 టన్నుల టొమాటోలు కోయగలదు.

యంత్రాలతో టొమాటోలు కోయడంలో సాధించిన విజయానికి కారణం ఒక్క యంత్రం మాత్రమే కాదు. మిశ్రమజాతి టొమాటో యంత్రం రావడానికి తోడ్పడ గలగడం కూడా ఇందుకు ఒక కారణం. ఈ యంత్రం కారణంగా తదితర కాయగూరలకుకూడా పనికి వస్తుంది.

యంత్రాన్ని పండుకోక, వంటకు యంత్రానికి అమర్చే పద్ధతిని కొన్నిచోట్ల ఇంజినీర్లు ఎక్కువగా అంగీకరిస్తున్నారు. యంత్రాలతో కోయడంవల్ల పండ్లు వాడిపోకుండా చెడిపోకుండా తగినట్లుగా యంత్రాలను నిర్మించడమే కాకుండా, యంత్రాల కాలికి తట్టుకోగల మేలు రకం విత్తనాలు తయారు చేస్తున్నారు.

బాగా పాకానికి వచ్చిన తరువాత సులభంగా రాలే విధంగానూ, పాకానికి రాని పండ్లు అంతంత మాత్రానికి రాలని విధంగానూ, పాకానికి వచ్చిన పండ్లను యంత్రాలతో కోసినప్పుడు, అవి చితికిపోని విధంగానూ ఉండేట్టు మేలురకం విత్తనాలు తయారు చేస్తున్నారు.

ఇటీవలి సంవత్సరాలలో అమెరికాలో పంట కోతల విషయంలో యాంత్రికంగా అభివృద్ధి జరిగినప్పటికీ ఇది ఇంకా పరిపక్వదశకు రాలేదు. అని వ్యవసాయ శాఖ అధికారులంటున్నారు. ఇందులోపం తయారయ్యే కొత్త యంత్రాలను మరింత అభివృద్ధి చేస్తారు. అనేక రకాల పంటలను కోయడానికి తయారయ్యే బహుళార్థ సాధక యంత్రం పండు కూరగాయల కోతలో విప్లవం తీసుకరావచ్చునని అధికారులు భావిస్తున్నారు.

వ్యవసాయం పాత పద్ధతులలో సాగుతున్న పర్వతమయ దేశాలలో సైతం యంత్రాలను ప్రవేశపెట్టడానికి అత్యుత్సాహం చూపుతున్నారు.

ఈ విషయంలో ఈ దేశాలలో కొన్ని సమస్యలు ఎదురౌతున్నప్పటికీ కొన్నాళ్ళకు పెద్దపు యంత్రాలు వెనుక బడిన దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకారి కాగలవు.

ప్రతి కీటెగులు నివారణచర్యలు

కంకిపాడు ప్రాంతంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లి, మార్చి 31— కృష్ణా జిల్లా, కంకిపాడు ప్రతి అభివృద్ధి కార్యాలయ ప్రాంతంలో గల గ్రామాలలో వరుసగా తొట్లవల్లూరులో సుమారు 322 ఎకరాలు, తరిగొప్పులలో 403 కంకిపాడులో 965, పోడవంలో 560 ఎకరాలలో సి 216 ఎస్ ప్రతి సాగుచేశారు. మొత్తం ఈ గ్రామాలలో కొంపెల్లిలో 372 ఎకరాలలో ప్రతి వేసి ముందంలో వున్నారు ఈ తోటలకు వచ్చే తెగుళ్ళకు కంకిపాడు ప్రతి కార్యాలయం నుంచి పారామారీ, ఎండ్రిన్, మలాథ్, బ్లిటాక్స్, డి. డి. టి. 50 శాతం డైతేన్ తదితర క్రిమి నివారణ మందులు పైకారగు పొందుపరుస్తున్నారు.

చిన్న పిందెలు నివారణకు "సెవిన్"వాడ వలెనని, దీనిరేటు తరింపలేకపోతే డి. డి. టి. 50 శాతం, ఎండ్రిన్ కలిపి స్ప్రే చేయడంవల్ల కూడా పిందెలాడం అవవచ్చునని. మొగ్గలాలకుండా నివారణకు పూత ఎక్కువగా పూయడానికి "ప్లానొఫిక్స్" రెండు వ్యాయాలు ఒక భాగం నీటితో వాడవచ్చునని ప్రతి అసిస్టెంట్ శ్రీ జి. కృష్ణారావు పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

పూర్వకాలంలో రైతులు ఎలా వుండేది ఊహించుకుంటే, వారి దీనస్థితి అవగతమవుతుంది. పొయినదిలేక వీరు దీనంగా ప్రకృతిపై ఆధారపడవలసి వచ్చేది. ప్రకృతి అగ్రహోపకారాలు అనంతాతీతయాలు సమపరించి వీరు జీవితంలో అటుపోటులను ఎదుర్కొంటూ వుండేవారు. ప్రకృతి బయటపడడానికి కూడా వీరు రోజంతా ఇరవైనాలుగు గంటలూ పనిచేయవలసి వచ్చేది. నారాలేని భూమి, సామాన్య రకపు గింజలు, పాతకాలపు పరికరాలు-ఒక్కటి వీరికి అనుకూలంగా వుండేది కాదు.

ఇటీవల కాలంలో వీరికి ఈ పోరాటానికి ఎక్కువ హంగులు యేర్పడినాయి. వ్యవసాయంలో ఉపయోగించే వస్తువులను సంపదించి పద్ధతిన సరఫరా చేయడానికి ఈ రోజున కొత్త విధానాన్ని అనుసరించుటతో వీరిలో ఉత్సాహం పెరిగి, కష్టసాధ్యాలు ఇనుమడించాయి. ప్రస్తుతం వ్యవసాయోత్పత్తి పెరుగుదల దీని ఫలితమే ఇదిః అనందించవలసిన విషయమే, అయినప్పటికి, మనలో పట్టదల పడవలాదు. ఈ విషయం వ్యవసాయదారునకు తెలిసినంతగా మనవారికి తెలియదనే చెప్పవచ్చు. ఉత్పత్తి అధికం చేసే విషయంలో వ్యవసాయదారుడికి కొన్ని కార్యాలు పెంచేందుకుగాను తగు ఎర్పాటు తీసుకునేందుకై కార్యక్రమం రూపొందించబడింది.

1966-67 లో సుమారు 46 లక్షల 6 వేల ఎకరాల భూమిలో ఎక్కువ దిగుబడి కొన్న రాగి, మొక్కజొన్న, వరి విత్తనాలు ఉపయోగించబడినాయి. 1967-68 లో సుమారు 50 లక్షల ఎకరాల భూమి ఈ పథకం కిందకు తీసుకురాబడినట్లు అంచనా. ప్రస్తుత సంవత్సరంలో (1968-69) పారవ, ధాన్య పంటలు రెండికి కలపి మొత్తం కోటి 50 లక్షల ఎకరాల భూమిలో ఈ రకపు విత్తనాలను ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్య సాధనకు పూర్తి అవకాశాలు ఇన్నాయి. ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాలను ఉత్పత్తిచేయడానికి, అటువంటి గరకరకాలైన విత్తనాలను తయారు చేయడానికిగాను కేంద్రప్రభుత్వ క్షేత్రాలను, రాష్ట్ర ప్రభుత్వ క్షేత్రాలను ఎర్పాటు చేస్తున్నారు.

రసాయనిక ఎరువుల వినియోగం కూడా బాగా పెరుగుతున్నది. 1968-69లో 17 లక్షల టన్నులు నత్రజని ఎరువులు, 6½ లక్షల టన్నులు భాస్వరపు ఎరువులు 4½ లక్షల టన్నుల ఇతర ఎరువులు వినియోగించాలని లక్ష్యం పెట్టుకున్నారు. 1967-68 లో 11 1/2 లక్షల టన్నుల నత్రజని ఎరువులు, 4 లక్షల టన్నులు భాస్వరపు ఎరువులు 2 లక్షల టన్నులు ఇతర ఎరువులు వినియోగించబడినవని అంచనా.

క్రిమి సంహారక పదార్థాలుగా వినియోగించే రసాయనిక వస్తువులను రూపొందించి తయారు చేయడానికి అధిక ప్రాధాన్య మివ్వబడుతున్నది. క్రిమి సంహారక పదార్థాలను రూపొందించడానికి అవసరమైన వాంఛనీయ వస్తువులు స్థానికంగా వాటిని తయారు చేయడానికి అవసరమైన ముడి పదార్థాలను పరిపైడు దిగుబడి చేసుకోడానికి ప్రభుత్వం ఉదారంగా విదేశ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది. విద్యుత్తు కి సహాయంలో పనిచేసే పంపులు మొదలైనవి దల్లడానికి ఉపయోగపడే యంత్రాలను ఈ దేశంలో తయారు చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. మొక్కల రక్షణకు అవసరమయ్యే పరికరాల తయారీలో ఈ దేశం దాదాపు స్వయం సమృద్ధత సాధించింది. క్రిమి సంహారక పదార్థాల విషయం కొరకు యేర్పడింది గా గమనిస్తే రెండేళ్ళలోగా ఏర్పాటు లేమీ అందలేదు. క్రిమి సంహారక మందులు మొదలైనవి ఎంత అవసరమో ముందుగానే నిర్ణయించి, అవసరాలకు తగినట్టుగా అవి సరఫరా అయ్యేటట్టుగా జాగ్రత్త పడుతున్నారు.

అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వ్యవసాయ పరిశ్రమల సంఘాలు మొదలైనవి దల్లడానికి ఉపయోగపడే యంత్రాలను ఈ దేశంలో తయారు చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. మొక్కల రక్షణకు అవసరమయ్యే పరికరాల తయారీలో ఈ దేశం దాదాపు స్వయం సమృద్ధత సాధించింది. క్రిమి సంహారక పదార్థాల విషయం కొరకు యేర్పడింది గా గమనిస్తే రెండేళ్ళలోగా ఏర్పాటు లేమీ అందలేదు. క్రిమి సంహారక మందులు మొదలైనవి ఎంత అవసరమో ముందుగానే నిర్ణయించి, అవసరాలకు తగినట్టుగా అవి సరఫరా అయ్యేటట్టుగా జాగ్రత్త పడుతున్నారు.

అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వ్యవసాయ పరిశ్రమల

పెత్తందారు "మంత్రి మనిషి"

రాష్ట్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం 38 ఓట్ల తేడాతో ఓటమి

భోపాల్, మార్చి 30—

మధ్యప్రదేశ్‌లో విధాయక్ దళ్ మంత్రివర్గంపై కాంగ్రెసు పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని అసెంబ్లీ నేడు 163-125 ఓట్ల తేడాతో త్రోసిపుచ్చింది.

అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెసుపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీలో తిరుగుబాటుదార్లు బలపరిచారు.

ఎనిమిది మాసాంత్రికం అధికారంలోకి వచ్చిన శ్రీ గోవిందనారాయణ్ సింగ్ మంత్రివర్గంపై ఈ అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెసుపార్టీ ప్రతిపాదించగా ప్రజా సోషలిస్టుపార్టీకి చెందిన కొందరు తిరుగుబాటుదార్లు బలపరిచారు.

బలాబలాల పరీక్షకు ఉద్దేశించిన ఈ అవిశ్వాస తీర్మానం పేగి పోవడంలో అత్యధికము సోషలిస్టు శక్తులతో మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు పార్టీ ఈ వారారంభంలో చేసిన కృషి అదే నని వివరమైనది.

ప్రజా సోషలిస్టుపార్టీలో కూడా ఆశించినంత మద్దతు కాంగ్రెసుపార్టీకి లభించ లేదు.

కాంగ్రెసు మద్దతుతో కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయాలంటే రెండు కొత్తల క్రితం ప్రచారం ప్రారంభించిన ఏ. ఎస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ చంద్ర ప్రతాప్ తివారిని ఆ పార్టీలో సిద్ధుడు మాత్రమే బలపరిచారు.

మిగిలిన పక్షులందరూ పి. ఎస్. పి. అధిష్ఠానవర్గం అదేశాలమేరకు సంయుక్త విధాయక్ దళ్‌లోనే వున్నారు.

చలనచిత్రాలకు తడ్డుడడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు

శ్రీ దుక్కిపాటి మధుసూదన రావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30— ఏలిం పరిశ్రమలో ప్రతిభావంతు అతరిస్తున్న ప్రవర్తనా నియమావళి ఎవరికివారు రూపొందించుకొన్నట్టైతే మాత్రమేనని ప్రఖ్యాత ఏలిం నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేర్కొంటారు.

ఈ సంవత్సరం అవార్డులు గెలుచుకొందిన ఏలిం అర్థిస్తులు, ప్రొడ్యూసర్లు, డైరెక్టర్ల గౌరవార్థం ఏలిం క్రిటిక్స్ అసోసియేషన్ నేటి ఉదయం ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావు ప్రమాణాలను పెంచడానికి కలిసిమైన నిబంధన ఏదీ లేదని అన్నారు.

ప్రయోగాత్మకమైన తలపు చిత్రాలు తీసేవారికి వచ్చే నష్టాలను పూడ్చడానికి ప్రతుత్యం కమాలు చేసే వినోదపు ఎన్నులో కొంత పెడుగు తీసి దానితో నిధి ఏర్పాటు చేయాలని శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు సూచించారు.

శ్రీయుతులు అదుర్తి సుబ్బారావు, డి. వి. నరసరాజు, హరనాథ్ కూడా ఈ సూచనతో ఏకీభవించారు.

మతవ్య పంచ్యారాణి, బాలనటి రోజా రమణి కూడా ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ అంజనీకుమార్ స్వాగతం చెప్పగా, జి. ఎస్. వరదాచారి వందన సమర్పణ చేశారు.

కింగ్ కోఠీ వద్ద యూసఫ్ అలీఖాన్ హత్య

అజ్ఞాత వ్యక్తులచే కాల్చివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30— నగర మధ్య భాగంలోని కింగ్ కోఠీ కొద్ది దూరంలో అనబాదా ప్రవర్తియ ఏరియా పింపుడు కొయ్యల సంఘం) సంఘం కార్యదర్శి శ్రీ యూసఫ్ అలీఖాన్ నిన్న రాత్రి 8 గంటలకు తెలియని వ్యక్తులు ఎవరో కాల్చి చంపారు.

కింగ్ కోఠీలోను, దానిచుట్టు ప్రక్కల నూరు వందల మందికి పైగా అనబాదాలు వున్నారు. వీరందరికి ఏకాం పెందారు. ఏకాం ప్రకారం వుండగా ఆయనతో వారికి వున్న వివాదాలు కలవు.

ఆయన చనిపోయిన తర్వాత అనబాదాలలో ముతాతగవులు ప్రబలినవి.

ఈ సంఘటన నిన్న అర్ధరాత్రి తర్వాత జరిగినట్టు తెలుస్తున్నది.

హరిజన స్త్రీలను అవమానపరచినట్టు వచ్చిన వార్త

అసత్యమని రాష్ట్రప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, మార్చి 30— మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక గ్రామంలో హరిజన స్త్రీలను దిగంబరంగా వూరిలో త్రిప్పారని ఒక బెంగళూరు పత్రికలో పడిన వార్త కథనం కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు తెలియజేసింది.

ఈ విషయమై రెండు రోజుల క్రితం లోకసభలో కూడా తీవ్రమైన చర్చ జరిగింది.

ఈ అసత్య వార్తయందు రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపినట్టు, మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ గ్రామంలో కూడా అటువంటి సంఘటన జరగలేదని తెలియచ్చేసినట్టు అధికార ప్రకటనలో తెలియజేశారు.

లోహారీ, మార్చి 30— సంయుక్త విధాయకదళ్ నుంచి వైదొలగి కాంగ్రెసు చేరడానికి పక్షులను "లంచం" యిద్దామని అసత్య ఆరోపణ విషయం మీద తిరిగి మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చింది.

జనరల్ లూడ్విన్ స్వాబోడా

చెకోస్లావాకియా కొత్త ప్రెసిడెంట్‌గా ఎన్నిక

ప్రాగ్, మార్చి 30— చెకోస్లావాకియా కొత్త ప్రెసిడెంటుగా జనరల్ లూడ్విన్ స్వాబోడా ఎన్నికైనట్టు చెకోస్లావాకియా వార్తాసంస్థ తెలియజేసింది.

రహస్య బ్యాలెట్‌లో జరిగిన ఓటింగ్‌లో స్వాబోడాకు మొత్తం 283 ఓట్లలోను 282 వచ్చినవి.

ఆదుగురు పార్లమెంటు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

జనరల్ స్వాబోడా వయస్సు 73 సంవత్సరాలు.

సోవియట్ యూనియన్‌తో సుస్థిర సంబంధాలు వుండాలని వారికి జనరల్ స్వాబోడా నాయకుడు.

ఎన్నిక జరిగిన వెంటనే కొత్త ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం చేశారు.

పంజాబ్ కాంగ్రెసులో చీలికలు

గిల్ మంత్రివర్గాన్ని బలపరచే విషయంలో భిన్నాభిప్రాయాలు

చండీఘడ్, మార్చి 30— రాష్ట్రంలో కాంగ్రెసు పరిస్థితిని గురించి కేంద్ర నాయకులకు వివరించే నిమిత్తం పంజాబ్ కాంగ్రెసు లెజిస్లేచరీపార్టీలోని అగ్రనాయకులు నేడు ఢిల్లీ వెళ్ళారు. వారిలో శ్రీ గ్యాన్‌సింగ్ నారేవాలా, శ్రీ ప్రీతమ్ సింగ్‌లు వున్నారు.

శ్రీ ఏకోధ్ చంద్ర, అయన అనుయాయులు ఈవరకే ఢిల్లీ వెళ్ళి కేంద్ర కాంగ్రెసు నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

శ్రీ లక్ష్మణ్ సింగ్‌గిల్ ప్రతుత్వానికి మద్దతును కొనసాగించే విషయమై ఈ రెండు వర్గాలవారు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

గిల్ మంత్రివర్గాన్ని బలపరచడం తప్ప కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ మార్గం లేదని శ్రీ ఏకోధ్ చంద్రవర్గం అభిప్రాయపడుతుండగా, మునారిటీ ప్రభుత్వాన్ని సమర్థించడంవల్ల కాంగ్రెసుపార్టీ బలహీనపడుతున్నదని శ్రీ నారేవాలా, తదితరులు భావిస్తున్నారు.

బేతంచర్ల: స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో ఇటీవల శ్రీకంచాల కృష్ణమూర్తి విద్యార్థుల మానసిక, భౌతిక, నైతిక అభివృద్ధి అనే అంశం గురించి ఉపన్యసించారు. శ్రీ ఇ. కె. వెంకటేశన్ అధ్యక్షత వహించారు. ఉపన్యాసకులను ప్రధానోపాధ్యాయులు శ్రీ పి శేషయ్య పరిచయం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

మైసూర్‌లోని శరావతి ప్రాజెక్టుకు దెండు మూడవ, నాల్గవ జనరేటర్లకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ మున్న ప్రారంభోత్సవం చేశారు ఈ ప్రాజెక్టుకు అమెరికా ఇంతవరకు 22 కోట్ల 13 లక్షల రూపాయలు సహాయం చేసింది కొత్త జనరేటర్లవల్ల 356 వేల కిలోవాట్ల విద్యుత్తు శక్తి ఉత్పత్తి కాగలదు.

అవసరమైతే ఎం.ఐ.సి.సి. అత్యవసర సమావేశం

కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప ప్రకటన

ఆయితే తనకు ఇప్పటివరకు ఎట్టి రిస్వజిషన్ నోటీసు అందలేదని వివరణ

బెంగుళూరు, మార్చి 30—

ఆలిండియా కాంగ్రెసు కమిటీ అత్యవసర సమావేశాన్ని అవసరమైతే తాను ఏర్పాటుచేయగలనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

అయితే ఈ మేరకు ఏ కాంగ్రెసువాదినుంచి నోటీసు అందలేదని ఆయన స్పష్టంచేశారు.

ఎ.ఐ.సి.సి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కొంతమంది కాంగ్రెసు వాదులు కోరినట్టు వచ్చిన వార్తలపై ఆయన వ్యాఖ్యానిస్తూ "వారికి నేను అధ్యక్షపదవిలో వుండడానికి ఇష్టంలేకపోతే వెంటనే రాజీనామా చేస్తాను. నేను కొనాలని అనడంలో వుండలేదు. కాంగ్రెసు అధ్యక్షుడుగా నేను నా బాధ్యతలను నిర్వహిస్తాను" అని ఆయన అన్నారు.

ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం జరగాలన్న ప్రతిపాదన శ్రీమతి ఇందిరా గాంధీ, ఆమె అనుయాయులు తరచూ జరిగినదని తాను భావించడంలేనని ఒక ప్రశ్నకు శ్రీ నిజలింగప్ప బదులు చెప్పారు. "అది పూర్తి అబద్ధం. నేను అధ్యక్ష పదవిలో వుండడం ప్రధానికి ఇష్టంలేని చేయాలని కొంతమంది కాంగ్రెసు ఎమ్మెల్యేలు ఆ విషయం ఆమె నాతో చెప్పి వుండేవారు. ఆమె గ్రూపువాళ్లైన వ్యక్తి. ఏమైనాసేమ రేపు ఢిల్లీ వెళ్ళినప్పుడు ఎదిస్తిని అవగాహన చేసుకొనగలను."

ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయాలో తనకు బోధపడడంలేదని ఆయన అన్నారు.

హైదరాబాద్ సహా సభ జరిగినప్పటి నుంచి పార్టీ నానాటికి క్షీణిస్తున్నదని కొంతమంది చేస్తున్న విమర్శలను గురించి ప్రశ్నించగా అది అంతా దాన్ని పరిశీలించేవారి దృక్పథంపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

"జనరల్ ఎన్నికలు ముగిసినప్పటినుంచి పార్టీ ఒకదానివెంట మరొకటి దెబ్బను పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్నది.

కాంగ్రెసు వాదులలో కొంతమంది మరింత క్రమశిక్షణతో వ్యవహరించివుంటే పరిస్థితి మరింత మెరుగుగా వుండేది."

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రామారావు రాజీనామాను ఆమోదించారా? అని ప్రశ్నించగా ఇంకా ఆమోదించలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు

శ్రీ రామారావు ప్రధాన కార్యదర్శిగా పని చేయగలరా? లేదా అన్న సమస్యను తిరిగి పరిశీలించ వలసివుంటుంది.

పైదృష్టుల సలహాపై ఆయన రాజీనామా చేస్తే, తనకు ఇష్టం లేక పోయినా ఆమోదించవలసి వుంటుందని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

చురాచాందపూర్ ప్రాంతంలో మిజో విద్రోహుల ప్రవేశం

భద్రతాదళాలకు హెచ్చరిక

ఇంఫాల్, మార్చి 30— దాదాపు 200 మంది మిజో విద్రోహులు చురాచాందపూర్ సబ్ డివిజన్ ప్రాంతంలో ప్రవేశించారని. తీ నెల 19 వ తేదిన చివరి సారిగా సమాచారం వచ్చినట్టు ఇక్కడ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అగ్నేయ దిక్కుగా బర్మా సరిహద్దు వైపు ఈ విద్రోహులు వెళ్ళడం చూశారు. వీరి అక్రమ ప్రవేశానికి లక్ష్యం తెలియరాలేదు. ఆ ప్రాంతంలోని భద్రతా కేంద్రాలన్నింటిని జాగ్రత్తగా వుండవలసిందిగా ఆదేశించారు.

గౌహతిలో మిలిటరీ సిబ్బందిపై దౌర్జన్యం

రక్షణదళాల అధికారి ఆందోళన

విద్రోహులకు చైనా, పాకిస్తాన్‌లతో సంబంధంవున్నట్టు వెల్లడి

షిల్లాంగ్, మార్చి 30—

గౌహతి పట్టణంలో సైనిక సిబ్బంది పట్ల అల్లరిమూకలు ఆగ్రహావేశాలను ప్రదర్శించడం పట్ల ఇక్కడ సైనికదళం అధికారులు "తీవ్ర ఆందోళనను" వ్యక్తపరచారు. సైనిక దళాల సిబ్బందిపై జరుగుతున్న దాడులను పోలీసులు నివారించకుండా "మిన్నకుండిడం పట్ల" వారు విస్మయం ప్రకటించారు.

గౌహతిలోని కాటన్ కళాశాల వద్ద సైనిక దళం డ్రైవర్, పోస్టల్ వ్యూహ దౌర్జన్య పూరిత దాడులకు గురు, క్షత వారాలలో లోనయ్యారని ప్రాంతీయ సైనిక దళాల ప్రధాన కార్యాలయంప్రతినిధి తెలిపారు. డ్రైవరు పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

రక్షణ దళాల సిబ్బందికి, గౌహతిలోని అగ్రహావేశాలకు లక్ష్యమైన అంశం మూడవ మధ్య రెండు రోజులుగా జరుగుతున్న సంఘర్షణకు కారణం మోటారు వాహన మిలిటరీ ట్రక్కు దేనన్న ప్రమాదం కాదని అంటున్నారు.

మొన్న 27వ తేదీ మధ్యాహ్నం మిలిటరీ లారీ కాటన్ కళాశాల వద్ద పోలీసు గస్తీ కేంద్రాన్ని దాటిన తరువాత సివిల్ మోటార్ సైకిల్ ఇద్దరు ప్రయాణీకులతో లారీ వెనుక భాగాన్ని ఢీ కొన్నదని రక్షణ దళం అధికార రీత్యా ప్రకటించింది.

రక్షణ దళానికి చెందిన లారీ డ్రైవరును అల్లరిమూకలు కొట్టాయి.

డ్రైవరును రక్షించవలసిందని మిలిటరీ పోలీసులు, సివిల్ పోలీసులను కోరారని. అయితే వీరి పోలీసులు జోక్యం కలుగచేసుకొనడానికి నిరాకరించారని దానితో మిలిటరీ పోలీసులు జోక్యం కలుగచేసుకొని డ్రైవరును రక్షించారని అధికార ప్రతినిధి తెలిపారు.

ఇదివల్లలో ఇండియా ప్రభుత్వ యాజమాన్యాన అధికార పత్రికలలో వ్రాసినట్టు చేసిన ప్రకటనలో మే నెల మొదటి వారం ఉత్పత్తి ప్రారంభం కానున్నట్టు కొచ్చిన్ వార్త.

విద్రోహ చర్యలలో పార్టీ కార్యకర్తల పాత్ర

లోకసభలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30— అస్సాంలో విద్రోహకర చర్యలకు పాల్పడినందుకు అరెస్టుచేసిన మార్క్సిస్టు పార్టీ సభ్యులను దాలాకాలం క్రితమే పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందన్న వాదాన్ని అమోదించలేదనవం విస్పందేహమని నిన్న లోకసభలో హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ స్పష్టం చేశారు.

శ్రీ కె. ఆనంద నంబియార్ (అతివాద కమ్యూనిస్టు) ప్రశ్నకు శ్రీ చవాన్ బదులు చెబుతూ, నిర్బంధితులైన వారితో ఏమైనా ఎట్టి సంబంధంలేదని మార్క్సిస్టుపార్టీ అస్సాం శాఖ ప్రకటించిన విషయం నిజమైనది, కాని, రహస్యంగా ఉన్నదని తర్వాతనే పార్టీ ఇట్టి ప్రకటన చేసినట్టు తెలిపారు.

విజయవాడలో మరొక సాంస్కృతిక సంస్థ

విజయవాడ, మార్చి 31— ఇటీవల ఆవిర్భవించి గాంధీనగరంలో "అన్నపూర్ణా అర్ట్స్ అసోసియేషన్" అనే సాంస్కృతిక సంస్థను స్థాపించి, దీని కింద వారిని కార్యకర్తలుగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ సి హెచ్. రామారావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. భగవాన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. కె. కృష్ణమూర్తి, ఉపకార్యదర్శి: శ్రీ వి. వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ కృష్ణమూర్తి.

రాష్ట్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

కాంగ్రెసుతో పొత్తుకు పి.ఎస్.పి. నాయకుల వైముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 30— మధ్యప్రదేశ్‌లో ప్రజాసోషలిస్టు పార్టీ కాంగ్రెసు సహకారంతో సంయుక్త విధాయక దళ్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు కానరావడంలేదు.

ఈ లక్ష్యంతో తమ పార్టీ సభ్యులలో ఎవరైనా చేయగల ప్రయత్నాన్ని బలపరచబోమని పి.ఎస్.పి. కేంద్ర నాయకత్వం స్పష్టం చేసింది.

ముగ్గురు అగ్రనాయకులు శ్రీ హెచ్. ఎం. కామత్, శ్రీ ఎస్.ఎన్. ద్వివేది, శ్రీ ప్రేమ భాసిన్ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు తిరిగి గద్దె ఎక్కడానికి పార్టీ సాధనం కానీయన్న విధానంలో మార్పు చేయవలసిన అవసరం ఏర్పడలేదని స్పష్టం చేశారు.

మధ్యప్రదేశ్ పి.ఎస్.పి. చైర్మన్ ఆదేశం

సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానంపై అనుకూలంగా ఓటు చేయరాదని రాష్ట్ర శాసనసభలోని పి.ఎస్.పి. సభ్యులను మధ్యప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ బాహార్ కిరంజనసింగ్ ఆదేశించారు. వారి కేంద్ర కార్యాలయం నుంచి అందిన ఆదేశం ప్రకారం రాష్ట్ర శాఖ ఇట్టి సూచన చేసినట్టు తెలుస్తున్నది.

మిడ్నాపూర్ జిల్లాలో గిరిజన తెగలమధ్య కొట్లాటలు

ముగ్గురి మృతి

కలకత్తా, మార్చి 30— మిడ్నాపూర్ జిల్లాలోని దూరగ్రామ ఎడబాటికి పది మైళ్ళ దూరంలో గల ఒక గ్రామంలో గిరిజనుల మధ్య జరిగిన కొట్లాటలలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పెక్కు గృహాలు అగ్నిపాలు కావడం జరిగినట్టు ఇక్కడకు చేరిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఇటీవల దొంగతనాలు పెరగడానికి పాత నేరస్థుల తెగయైన లధాస్ దాడులను అనుమానించి వారువుండే గ్రామంపై పెక్కుమంది పంతాల్సి దాడి చేశారని అ వార్తాద్వారా తెలుస్తున్నది.

ఈ సంఘటన సందర్భంలో ఇంతవరకు 14 మందిని అరెస్టు చేశారు.

అగ్నిప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

విశాఖపట్నం జిల్లాలో దుర్ఘటన

విశాఖపట్నం, మార్చి 30— విశాఖపట్నం జిల్లా నెల్లిమర్ల గ్రామం సమీపంలోని గూడెంవద్ద గురువారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు పిల్లలు, 70 సంవత్సరాల మహిళ మరణించారు.

ఇక్కడకు అందిన అధికార వర్తమానం ప్రకారం 130 ఇళ్ళు తగులబడినవి.

మత కలహాల నివారణకు చర్యలు

సమర్థంగా దర్యాప్తు జరిపి, నేరస్థులను శిక్షించాలని ముఖ్యమంత్రులకు సూచన

దోషుల ఆచూకీతీయడంలో కేంద్రప్రభుత్వం సహకారం వుంటుందని శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30—

మత సంబంధమైన అల్లర్ల సందర్భంలో నమోదయిన కేసులన్నింటిని సమగ్రంగా దర్యాప్తు జరిపి, సత్వరంగా రుజువైనవారిని కఠినంగా శిక్షించడానికి సాధ్యమైనన్ని చర్యలు గైకొనాలని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ముఖ్యమంత్రులకు ఖచ్చితమైన ఆదేశాలిచ్చారు.

క్లిష్టమైన కేసుల దర్యాప్తు పనులలో తోడ్పడడానికి కూడా శ్రీ చవాన్ సంస్థలను అప్పగించినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రులకు వ్రాసిన ఒక లేఖలో శ్రీ చవాన్ ప్రతివారి పెద్ద అల్లరి జరిగిన తర్వాత తర్వాతి కేసులు దాఖలుచేయడం సమర్థమైన దర్యాప్తులోనిండడంవల్ల వారిని విడుదల చేయవలసి రావడం జరుగుతున్నదని అన్నారు.

మత సామరస్యం త్వరగా నెలకొనడానికి, దర్యాప్తుగాని, లేక శిక్షించడం గాని మందిదికాదని కొరడం కూడా అప్పగించారు. ఆరగడింతర్దవి అయిన అన్నారు.

ఇది పూర్తిగా పొంపాటు అభిప్రాయమని అయిన చెప్పారు.

గృహ దహనాలు, బాటిలు, హత్యలు జరిపిన దోషులు దక్కడానికి అనుగుణంగా శిక్షలు ఎదిగేవారని అల్పవర్గాలలో విశ్వాసం కలగడానికి, న్యాయం దర్యాప్తు తర్వాత గైకొనాలని శ్రీ చవాన్ అభిప్రాయం వెలిబుచ్చారు.

కేసుల సంఖ్యను గురించి, వాటి సమస్యలు జరిగిన అభివృద్ధిని గురించి కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు తెలియజేస్తూ వుండాలని శ్రీ చవాన్ ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

అంతర్ రాష్ట్రీయ ఆహారధాన్యాల రవాణా ఆంక్షలు

సడలింపుకు ధరల కమిషన్ ప్రాతిపదికా ల్యం

న్యూఢిల్లీ, మార్చి 30 — అంతర్ రాష్ట్రీయ ఆహారధాన్యాల రవాణాపై ఆంక్షల సడలింపుకు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ తన ప్రాతికూల్యం వ్యక్తపరచింది.

1968-69 రాబీ ఎంటలాలంలో ధరల గురించి సమర్పించిన నివేదికలో ప్రస్తుత ఏర్పాట్లలో మార్పులు తీసుకురావడానికి ముందు గణనీయమైన పరిమితిలో నిల్వలను సమకూర్చవలసి వుంటుందని కమిషన్ సూచించింది.

మరికొన్ని సంవత్సరాలపాటు ఆహారధాన్యాల సేకరణ విధానం కొనసాగాలని కమిషన్ సూచించినది.

భూమి శిస్తు రద్దుకు స్వతంత్రపార్టి ఉద్యమం

శ్రీ గొతు లచ్చన్న వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30 — భూమి శిస్తును రద్దు చేయించే నిమిత్తం స్వతంత్ర పార్టి, దానికి అనుబంధంగావున్న రైతు సంఘం కిసాన్ పక్షీ శీఘ్రంలో ఒక ఉద్యమం ప్రారంభించనున్నట్టు స్వతంత్ర పార్టి నాయకులు శ్రీ గొతు లచ్చన్న నిన్న ఇక్కడి తెలియజేశారు.

ఈ ఉద్యమం నిర్వహణ నిమిత్తం వలంటీర్లను సమీకరించాలని తమ పార్టీ నిన్నటిరోజు శ్రీ లచ్చన్న నిన్న పత్రికల వారికి తెలియజేశారు.

డాక్టర్ పి. సి. ఘోష్ కృష్ణనగర్ నుంచి లోకసభకు పోటీ

కలకత్తా, మార్చి 30 — కృష్ణనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి ఆదుగు ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్‌ను నిలబెట్టాలని ఆ పార్టి కార్యవర్గం నేడు నిర్ణయించింది.

డాక్టర్ పి. సి. ఘోష్ అధ్యక్షతన నేటి ఉదయం జరిగిన సమావేశానికి ప్రొఫెసర్ హుమయున్ కబీర్ ప్రభృతులు హాజరైనారు. ప్రొఫెసర్ కబీర్ కేవలం ఇందుకే నేటి ఉదయం ఇక్కడకు వచ్చి సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్ళారు.

ఆ నియోజకవర్గంనుంచి మరి ఇద్దరు శ్రీమతి ఇలాపాల్ చౌధరి (కాంగ్రెసు) శ్రీ శంకర్ శేఖర్ సన్యాల్ (యునైటెడ్ ప్రంట్) పోటీ చేస్తున్నారు.

గుజరాత్ అసెంబ్లీ హాలులో వ్యక్తిగత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించాలని కోరుతూ నాల్గు రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న ముగ్గురు స్వతంత్ర హరిజన సభ్యులు మార్చి 29 వ తేదీన తమ దీక్షను విరమించినట్టు అహమ్మదాబాద్ వార్త.

నేడే ప్రారంభం

రాజా విహార్

భోజన, వసతి గృహము

కర్నూలు



★ నగరం మధ్యలో వున్నది.
★ సువిశాలమైన ఎయిర్ కండిషన్ గదులు.
★ విందులు, వినోదాలకు ప్రత్యేక స్థలము.
★ కారులు నిలుపుకోడానికి వసతి.

KIRON

'రామచంద్రపురం మున్సిపాలిటీ'

ప్రకటనల పన్ను విధింపు నిమిత్తము

ప్రకటన

ఇందుమూలముగా ప్రజలందరి విశదము నిమిత్తము ప్రకటించడమేమనగా ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టమునందలి 83 వ నిబంధన ననుసరించి రామచంద్రపురం పురపాలక సంఘమువారు పదవ చట్టమునందలి 81(1) (బి) మరియు 114 116, 116, 117, 118, 119 నిబంధనల క్రింద ది 1.4.1968 తేదీనుండి ప్రకటనల పన్ను విధించుటకు ది 14.2.1968 తేదీ నెం. 261 వ తీర్మానములో నిర్ణయించి, పదవ నిర్ణయము అందరకు తెలియజేయ గలందులకు చట్టమునందలి 81(3) నిబంధన ననుసరించి స్థానికముగా ఏన్నూ, ది 21.2.1968 తేదీ గల "ఆంధ్రజ్యోతి" దినపత్రికయందు ప్రచురితమైన తేదీ లగాయితు ఒక నెలలోపల పదవ ప్రకటనపై ఏమైనా అక్షేపణలున్నయెడల సమర్పించబోవు వాటిని అలోచించబడునని ప్రకటించిరి. అందుపై వచ్చిన అక్షేపణను పన్ను గంగా పరిగణించి ది 27.3.1968 తేదీ నెం.వ 326 తీర్మానములో ఈ దిగువ జతపరచిన జాబితాలో పదహరించిన రేట్ల ప్రకారము ది 1.4.68 తేదీనుండి మరల ప్రకటించుదారుకు ప్రకటనల పన్ను విధించుటకు నిర్ణయించడమైనది ది 18.12.67వ తేదీ నెం. 770 వ గం ఆంధ్రప్రదేశ్ పురపరిపాలన శాఖ పర్యాటనవారి పుస్తకములో అనుమతిని పొందడమైనది.

షెడ్యూలు

వరుస నెంబరు	వివరము	సంవత్సరానికి విధించవలసిన పన్ను రేటు
(1)	(2)	(3)
1.	భూమిపైన, ఇండ్లు, భవనములు గోడలు, బోర్డులు, ఫ్రేములు, చెట్లు, స్థంభములు, కట్టడములు వగైరాల మీద దీపాలంకరణలేని అడ్వర్టైజుమెంటులు	
(అ)	1 చ.మీటరు పరిమాణములోపు స్థలమునకు	6.00
(ఆ)	1 చ.మీటరు పైమించి 2.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	9.00
(ఇ)	ప్రతి అదనపు 2.50 వరపుమీటర్లకు, అంతకులోపు స్థలమునకుగాని	9.00
2.	నిచ్చెనలు, గొర్రాగు లేదా ఇతర ఇండుపులు లాగే ఇండ్లు, మనుష్యులు లాగే బండ్లు లేదా సైకిళ్లు లేదా యితరవాహనములు లేదా గ్రామకొరకుపైన పేవే దీపాలంకరణ లేని అడ్వర్టైజుమెంటులకు	
(అ)	5 చ. మీటర్లవరకు గల స్థలమునకు	38.00
(ఆ)	ప్రతి అదనపు 5 చ.మీటర్లు అంతకులోపు స్థలమునకుగాని	38.00
3	జాహనములపై పేవే దీపాలంకరణతో వుంటే అడ్వర్టైజుమెంటు బోర్డులకు	
(అ)	5 చ.మీటర్లవరకు గల పరిమాణమువరకు	60.00
(ఆ)	ప్రతి అదనపు 5 చ.మీటర్లు అంతకులోపు పరిమాణమునకుగాని	60.00
4.	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ కాని అడ్వర్టైజుమెంటు బోర్డులు	
(అ)	1 చ.మీటరు విస్తీర్ణం మించని ప్రతి బోర్డునకు	9.00
(ఆ)	1 చ.మీటరు నుంచి 2.50 చ.మీటర్లు మించని విస్తీర్ణం గల ప్రతి బోర్డునకు	15.00
(ఇ)	అదనంగా వుండే ప్రతి 1 చ.మీటరు ఎరియాకు లేదా అందలి భాగమునకు	6.00
5	భూమిమీద, ఇండ్లు భవనములమీద, ఫ్రేములపైన, బోర్డులమీద, చెట్లమీద, గోడలమీద, స్థంభములమీద, కట్టడములు వగైరాలమీద పేవే దీపాలంకరణ గల అడ్వర్టైజుమెంట్లు	
(అ)	0.20 చ.మీటర్లవరకు గల స్థలమునకు	6.00
(ఆ)	0.20 చ.మీటర్లకు మించిన మరియు 0.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	15.00
(ఇ)	0.50 చ.మీటర్లకుమించి 2.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	18.00
(ఈ)	అదనంగా వుండే ప్రతి 2.50 చ.మీటర్లవరకు లేదా అందలి భాగమునకు	18.00
7	పల్లెటూరు ప్రదేశములలో లాంతరు స్లయిడ్స్ ద్వారా గాని, ఆమాదిరి ఏ ఇంధన సాధనముల వలనగాని ప్రజలకు తెలియ ప్రదర్శించబడు ప్రకటనలకు	
(అ)	0.50 చ.మీటర్ల వరకు గల స్థలమునకు	36.00
(ఆ)	0.50 చ.మీటర్లకు మించిన, మరియు 2.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	36.00
(ఇ)	ప్రతి అదనపు 2.50 చ.మీటర్లకు లేదా అందలి భాగమునకు	36.00
8	వీధులకు అడ్డంగా పైన ప్రేలాడదీసే దీపాలంకరణ కాని అడ్వర్టైజుమెంటులకు	
(అ)	1 చ.మీటరువరకు గల స్థలమునకు	6.00
(ఆ)	1 చ.మీటరు మించి 2.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	9.00
(ఇ)	అదనంగా వుండే ప్రతి 2.50 చ.మీటర్లకు లేదా అందలి భాగమునకు	9.00

వరా ; శెక్రటరీగారిచే నిర్ణయించబడిన ప్రదేశముల పన్నుగాక 8 వ అయిటమునందు చూపబడిన పన్ను అదనము

9	అడ్వర్టైజుమెంటు పేపుకలిగి.....) 'అద్దెకు యివ్వబడును' అన్న ప్రకటనతో ప్రేలాడ నిసి దీపాలంకరణ లేని అడ్వర్టైజుమెంటు గల బోర్డు వుంచుటకు	
(అ)	1 చ.మీటరువరకు గల స్థలమునకు	3.00
(ఆ)	1 చ.మీటరు మించి 2.50 చ.మీటర్లవరకు గల స్థలమునకు	5.00
(ఇ)	అదనంగా వుండే ప్రతి 2.50 చ.మీటర్లకు లేదా అందలి భాగమునకు	5.00
10	పేలములకు గల ప్రదేశములలో బోర్డులు కాకుండా పేలములకు గల ప్రదేశములకు సంబంధించిన గ్రామములలో ప్రధానమైన సంతలో ఒకటిన్నిముఖ్యమైన లాంతరులకు ఒకటిన్ని సహేతుకమైన సైజులో వెలో రెండు బోర్డులు మీదనుండి పిల్లలకు పెంచాదారులకు ఎర్పాటు చేయుట	72.00
11	అమ్మకపు ప్రకటనలు ప్రదర్శించుట వగైరాలకు	
(అ)	00.00 నెం.మి × 11.44 సెం.మి సైజుగాని అంతకు తక్కువ గాను (మొదటి పందికు)	30.00
	తరువాత పందికు	15.00
	ప్రతి అదనపు పందికు	12.00
(ఆ)	పెద్ద సైజుల ప్రకటనలు ప్రదర్శించుట వగైరాలకు అందుకు అనుగుణంగా హెచ్చింపు పన్నును విధించి వసూలు చేయబడును	

రామచంద్రపురం
27.3.1968.

ఆర్. రామారావు,
శెక్రటరీ.

ఇండియా, రుమేనియాలమధ్య వాణిజ్య ఒప్పందం

త్వరలో సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 31— ఇండియా, రుమేనియాల త్వరలో కొత్త వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయనున్నవి.

ఈ ఒప్పందం క్రింద ఇండియా నుంచి రుమేనియా కాకిరాయిని, తదితర వస్తువులను దిగుమతి చేసుకొని, యంత్రాలను సరఫరా చేస్తుంది.

అంకారా మహానగరలో పార్లమెంట్సున రుమేనియా విదేశ వాణిజ్యమంత్రి మొస్సాయం తం భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌తో చర్చలు జరిపారు.

రెండు దేశాల మధ్య కొత్త వాణిజ్యం ఒప్పందం విషయమై కొన్ని ప్రతిపాదనలను గురించి వారిరువురూ చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనలను గురించి రెండు దేశాల ఉద్యోగులు చర్చిస్తారు అనంతరం ఉభయ దేశాల మంత్రులు కలుసుకొని ఒప్పందానికి తుది రూపమిస్తారు.

చైనాతో అజ్ఞాత నాగ నాయకుల లాలూచీ

అసెంబ్లీ ఇండన

కోహిమా, మార్చి 31— చైనాతో అజ్ఞాత నాగ నాయకుల లాలూచీని నాగ భూమి అసెంబ్లీ విన్న ఖండించింది.

కమ్యూనిస్టులకు, దాని అనుయాయులకు వ్యతిరేకంగా పోరాడవలసిందిగా అని వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ నాగభూమి అసెంబ్లీ గత గురువారంనాడు ఒక తీర్మానం చేసింది.

"నాగభూమిలో శాంతి వాతావరణం నెలకొనడానికి నాగభూమి ప్రభుత్వం, తర్వ నాయకులు ఎంతగా కృషి చేస్తున్నప్పటికీ అజ్ఞాత నాగనాయకులు తమ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను కొనసాగిస్తూనే వున్నారు" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

మాగాణి భూమి అమ్మకమునకు

గుంటూరు, అమరావతి రోడ్డులో వున్న "లాం" గ్రామములో 6/8 మైలులో రోడ్డుకు దగ్గరలో సాగర్ ఆయకట్టు, లెవెల్, కట్టలువేసి తయారుగావున్న మామూడు 6.00 యకుల ప్లాటు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వివరములకు:

గూనవల్లి నాగేశ్వరరావు, అడ్వకేటు, 15వ లైను అరండల్ పేట, గుంటూరు 2.

లేక గూనవల్లి కృష్ణారావు, లాం (వయా) గుంటూరు.

ప్రకటన

వర్సరావుపేట మునిసిపాలిటీ

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టమునకు 81 వ సెక్షను ననుసరించి గవర్నమెంటు వారి జి.ఓ. యం.యస్. నెంబరు 770 ఎం.ఎ. 12.12.67 తేది గల ఉత్తర్వులో మంజూరుపొంది 114 సెక్షన్ క్రింద గవర్నమెంటువారికి సంక్రమించిన అధికారముల రీత్యా 24.7.67 వ తేదీగల జి.ఓ. ఎం. ఎస్. నెం 470 ఎం.ఎ. గల ఉత్తర్వులో మార్చిన రేట్ల ప్రకారము పురపాలక సంఘ పరిహద్దుల లోపలనున్న ఎడ్వర్టైజుమెంట్లకు 1.4.68 వ తేదీనుండి వసూలు చేయుటకు నిర్ణయించడమైనది. సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసు

వర్సరావుపేట మున్సిపాలిటీ

మునిసిపల్ ఆఫీసుద్వారంగుండకలువనికి 15.4.68 తేది సాయంత్రము గం. 4 లు వరకు నిర్ణీత ఫారములలో రిజిస్టరు చ ట్రాన్సుల పద్ధతి నుండి నిలువెసిన టెండర్లు యీ దిగు ఎ సంతకము చేసి వారిచే తీసుకొనబడి అదే రోజున 4-30 లకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలో ఇంజనీరింగు సెక్షనులో తెల్సుకొనవచ్చును. పని పరిమాణములో హెచ్చుతగ్గులు కావచ్చును.

టెండరు షెడ్యూల్సు రూ 10/-లు 11.4.68వ తేదీ లోపల చలానా పొందవచ్చును. టెండరు డిపాజిటు రూ 1000/-లు మునిసిపాలిటీలో చలానా టెండరులో జతపరచవలెను. టెండరు అంగీకరించిన తరువాత 5% మేరకు డిపాజిటు కట్టవలెను. మునిసిపల్ కంట్రాక్టర్లుగా చేరదలచినవారు రూ 20/-లు ఫీజు చెల్లించి వారి అర్హతలు నిరూపించి చూపుతూ టెండరు పెట్టుటకు అర్హులుగా రిజిస్టరు చేయించుకొని ఎలయును.

ఎం. రామచంద్రప్రభు,
సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరు.

మానసిక వైకల్యంగల పిల్లల శిక్షణ, పరిశోధనా కేంద్రాన్ని ఢిల్లీలో స్థాపించే సందర్భంలో పేకరించే విధికి ప్రధాని ఇందిరా గాంధి విరాళ మిస్తున్న దృశ్యం

జోర్డాన్ - ఇజ్రాయెల్ కాల్పుల విరమణరేఖ పర్యవేక్షణకు చర్యలు

- భద్రతాసంఘంలో అమెరికా సూచన

న్యూయార్క్, మార్చి 31— పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణలు సమితి అధ్వర్యాన జరుగుతున్న శాంతి సంప్రతింపులు విఫల మవడానికి దోహదం చేయగలవని, తిరిగి యుద్ధ ప్రజ్వలనకు దారితీయ వచ్చునని అమెరికా విన్న తీవ్ర భయాందోళనలను వ్యక్తపరచింది.

భద్రతాసంఘం అత్యవసర సమావేశంలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ ఇజ్రాయెల్-జోర్డాన్ కాల్పుల విరమణ రేఖ పొడవునా సమితి పరిశీలకులను వుంచాలని సూచించారు.

పశ్చిమ ఆసియాలో మరొక పర్యాయం యుద్ధ ప్రజ్వలనను వ్యతిరేకించే పక్షాలు ముఖ్యమైన ఈ చర్య విషయంలో ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరచాలని ఆయన కోరారు.

ఈ ప్రతిపాదనపట్ల రష్యా ప్రతినిధి జేకాబ్ మాలిక్ అంత మక్కువను వ్యక్తపరచలేదు. అమెరికా కాకతాళీయ పక్షం అంధ్రమిత అరబ్ మూడాగాలమంచి ఇజ్రాయెల్ పై దాడులగలవని పట్టుబట్టిన సమయంలో పశ్చిమదేశాలు చేకూరగలవని ఆయన అన్నారు.

కడచిన ఆదివారం నాడు భద్రతాసంఘం చేసిన హెచ్చరికను ఇజ్రాయెల్ త్రోసివుచ్చిందని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఇజ్రాయెల్‌పై ఎదిరించే అంశలను తాము సమర్థించగలమని రష్యా ప్రతినిధి వివరించారు.

జోర్డాన్ ప్రతినిధి మహమ్మద్-ఇల్-ఫర్రా మాట్లాడుతూ ఇజ్రాయెల్‌కు అన్ని దేశాలు అయుధాల సప్లయిని నిలుపుదల చేయాలని కోరారు.

ఇజ్రాయెల్-జోర్డాన్ సంపర్కణ గురించి చర్చించడానికి భద్రతా సంఘం సమావేశం విన్న జరిగింది.

ఆ ప్రాంతంలో సంఘటనలను గురించి దనకు ఎట్టి సమాచారం లేదని, ఈజిప్ట్-ఇజ్రాయెల్, సిరియా-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ రేఖలవద్ద వున్న విధంగా ఆ ప్రాంతంలో సమితి పరిశీలకులు లేరని సమితి కార్యదర్శి ఉ థాంట్ తెలిపారు.

సమితి పరిశీలకులు ఆ ప్రాంతంలో లేకపోవడాన్ని విన్న అమెరికా ప్రతినిధివిమర్శించాడు. ఈ లోపాన్ని తొలగించడానికి సత్వరచర్యలు గైకొనాలని ఆయన మాదించాడు. సమితి పరిశీలకులు ఆ ప్రాంతంలో వున్న పక్షంలో సంఘటనలకు సంబంధించిన వాస్తవ విషయాలు తెలియడమేకాక, సంఘర్షణలు జరిగకుండా నివారించడానికి తోడ్పడగలవని ఆయన అన్నారు.

జోర్డాన్ లోయలో ఉద్రిక్త స్థితి

మొన్న జరిగిన సంఘటనల అనంతరం జోర్డాన్ లోయలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మొన్నటి సంఘర్షణలు ఇజ్రాయెల్ సమానాలు కూడా పాల్గొన్నాయి.

ఇజ్రాయెల్ తొలుత కాల్పులు జరిపిందని జోర్డాన్ ఆరోపించింది. పీడు ఇజ్రాయెల్ మానాలను కూల్చివేసినట్లు జోర్డాన్ ప్రకటించింది.

ఉ థాంట్ యూరప్ ప్రయాణం రద్దు

వచ్చే వారం యూరప్ సందర్శన కార్యక్రమాన్ని సమితి కార్యదర్శి ఉథాంట్ పశ్చిమ ఆసియా పరిస్థితి దృష్ట్యా రద్దుచేసుకొన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ నిరసన

ఇటీవల ఎత్తిమ ఆసియాలో తిరిగి సంఘర్షణలు చెలరేగడం వల్ల ప్రెసిడెంట్ జాన్సన్ విచారం వ్యక్తపరస్తూ, అట్టి సంఘటనలను విరమించారు.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని అమోదించడానికి తాము సర్వసిద్ధంగా వున్నామని కూడా ఈ సందర్భంలో ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

పాకిస్తాన్, జోర్డాన్‌లకు ఆయుధాల సరఫరా :

న్యూయార్క్ టైమ్స్ విమర్శ

జోర్డాన్‌కు, పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాల సప్లయిని అమెరికా గైకొన్న నిర్ణయాన్ని న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయ వ్యాసంలో విమర్శించింది.

పాకిస్తాన్‌కు టాంకులను జోర్డాన్‌కు ఆయుధాలను అమెరికా విక్రయిస్తున్నది. ఆయుధాల సప్లయి ఏవిధంగా అమెరికా దిగజారాలని ప్రెసిడెంట్ జాన్సన్ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

ప్రెసిడెంట్ నాసర్ హెచ్చరిక

"మన శత్రువులో తుది యుద్ధం" లక్ష్యంగా గల కార్యాచరణ పథకాన్ని అమలుజరపాలని ప్రెసిడెంట్ నాసర్ విన్న విజ్ఞప్తి చేశారు.

తక్షణ, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిస్తూ, కార్యాచరణ పథకాన్ని" రూపొందించాలని నాసర్ కోరారు.

"ఇప్పుడు మనం మన శక్తి స్థోపతలను పటిష్టం చేసుకొనగలిగాము. భవిష్యత్తును గురించి ఆలోచించగలము.

శత్రువుతో ముఖాముఖిగా అగ్రశ్రేణిలో మన మిలిటరీ. అధిక సిద్ధాంత శక్తియుక్తులను సమీకరించి పిలిపెట్టాలి. మన భూభాగాన్ని విముక్తి పరచడానికి విజయసాధనకు ఈ దుర్య అవసరము. రెండవ కర్తవ్యం: ప్రజలను, వనరులను సమీకరించడం" అని నాసర్ వివరించారు.

ఈ పథకాన్ని "మార్చి 30 తేదీన కార్యక్రమం" అని ఆయన నామకరణం చేశారు. దానిపై మే నెల రెండవ తేదీన రివరెండం జరగగలదని ఆయన అన్నారు.

ప్రజలు ఈ పథకాన్ని ఆమోదించిన పక్షంలో అప్పుడు ప్రెసిడెంట్ నాసర్ అరబ్ పోపలిస్టు యూనియన్ జాతీయ కాంగ్రెసుకు జరిగే ఎన్నికల పర్యవేక్షణకు కమిటీని నామినేట్ చేస్తారు.

జాతీయ కాంగ్రెసు తిరిగి సెంట్రల్ కమిటీని ఎన్నుకొంటుంది.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని అమోదించడానికి తాము సర్వసిద్ధంగా వున్నామని కూడా ఈ సందర్భంలో ప్రెసిడెంట్ నాసర్ అన్నారు.

సాయుధ దళాలకు ఆధునికమైన ఆయుధాలు

సమకూర్చినట్టు లోకసభలో మంత్రి ఎల్.ఎన్. మిశ్రా హామీ

న్యూఢిల్లీ, మార్చి 31— అధునిక రీతులలో యుద్ధం చేయడానికి అవసరమైన ఆధునికమైన, శక్తివంతమైన అస్త్రశస్త్రాల అయుధాలను దాలువరకు సాయుధ దళాలకు సమకూర్చడం జరిగినట్టు రక్షణ ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ ఎల్.ఎన్.మిశ్రా మొన్న లోకసభలో హామీనిచ్చారు.

రక్షణ సంప్రతిపత్తులపై చర్చిస్తూ జరిగిన చర్చలలో పాల్గొంటూ, అధునాతనమైన నాంకేతిక సహకారం దేశ రక్షణ ఉత్పత్తి సంస్థలనుంచి పనివారికి సమీకరించడానికి అధునికమైన రక్షణ పరిశ్రమలు మన సంస్థలు ఉత్పత్తిచేయగలవని శ్రీ మిశ్రా వివరించాడు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల అధునికీకరణ ప్రస్తుత పునర్నిర్మాణ కార్యక్రమం మూడుపంతులు పూర్తి అయినదని అయన చెప్పారు.

కాదార్, మైక్రోవేవ్ పరికరాల ఉత్పత్తి నిమిత్తం కొత్తగా ఒక ఫ్యాక్టరీని వేల కొల్పడానికి పథకం కూడా సిద్ధమైనట్టు అయన చెప్పారు.

అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక సంధి

భారత ప్రభుత్వం ఉప సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 31 — కేంద్ర మంత్రివర్గం విదేశ వ్యవహారాల ఉప సంఘం మొన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

అణ్వస్త్రరహిత దేశాలపై చేయగల అణ్వస్త్ర దాడుల నుంచి, బెదిరింపుల నుంచి రక్షణకు సమానిగా హామీ విస్తారాన్ని అమెరికా-బోలియట్ ప్రతాలకు గురించి ఉపసంఘం ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ సమయమై దృఢ నిర్ణయాన్ని తీసుకోనే ముందు మరింత సమగ్రంగా పరిశీలన జరపడం అవసరమని ప్రధాన్యం అని ప్రాయపడుతున్నది.

తెలివాలిని విరాయుధీకరణ సంఘంచే బక్కరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి సమర్పించిన ఒప్పందం ముసాయిదాను వచ్చే నెలలో ప్రసంత్ సంస్థ చర్చించనున్నది

రక్షణకు, లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణకు దోహదం చేయగలదో తెలియడం లేదని ఆ వ్యాసంలో విమర్శించడం జరిగింది.

పాకిస్తాన్‌కు, జోర్డాన్‌కు యిచ్చిన అయుధాలు, ఇతర పరికరాలు అమెరికాతో మైత్రి సంబంధాలగల పొరుగువాళ్ళపై ఆధిపత్యధోరణి వినియోగించడం జరగగలదనే విషయం సుస్పష్టమని ఆ పత్రిక హెచ్చరించింది.

ఇటి దర్యలు యుద్ధోన్మాదకర్తలకు ప్రోత్సాహకరంగా వుండగలవని ఆ పత్రిక పేర్కొన్నది.

సౌత్ సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

నెం. ఇ 2/68

సికిందరాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే ట్రాఫిక్ అకౌంటంట్స్ బిల్డింగ్‌లో ఎలెక్ట్రికల్ స్యాసంబంధి లిఫ్టు సరఫరాకు ప్రసిద్ధమైన కంట్రాక్టర్ల నుంచి సీల్డు టెండర్లు కోరబడ్డవి.

ఉద్దాయింపు ఖరీదు	రూ. 1,00,000/-
ధరావతు	2,500/-
టెండరు డాక్యుమెంటు వెల	10/-
టెండర్లు స్వీకరణకు	1968.5.2 వ
ఆఖరి తేది, సమయం	తేదీ మధ్యాహ్నం 3 గంటలు
టెండర్లు తెరచే	1968.5.2వ తేదీ
తేది, సమయం	సాయంత్రం 3.15 గంటలు

నగదు రూపంలో టెండర్ డాక్యుమెంటు వెలను చెల్లించిన తర్వాత దిగువ పేర్కొనబడిన ఆఫీసర్ కార్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఏ రోజైనా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోగా టెండర్ డాక్యుమెంట్లను పొందవచ్చు

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు,
సికిందరాబాద్-20

సియుని. 273/67

వీరవాసరం గ్రామ పంచాయితీ

(పశ్చిమగోదావరి జిల్లా)

టెండరు నోటీసు

ది॥ 11.4.1968 వ సంవత్సరం తేదీ లక్ష్మీవారము సాయంకాలం 4.00 గంటలవరకు వీరవాసరం పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని ఈ దిగువ చూపబడిన పని నిమిత్తం నీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. ప్రతి టెండరుదారు సదరు అనుమానం నిర్వహించబడిన డిపాజిట్టును చెలించి, చెలానా మూలకముగాగాని రాయడం టెండరుకు జతపరిచి నిర్ణీత కాలములో దాఖలు చేయవలెను. సదరు టెండరు అదేరోజున సాయంకాలము 4.30 గంటలకు హాజరైన టెండర్దారుల సమక్షమున తెరువబడును. సదరు జాబితాకు యితర వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	టెండరు వివరము	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు
1.	వీరవాసం పంచాయితీ పరిధిలో ఇప్పు పడమటి కాల్వపై సర్మిసెంటు బ్రిడ్జి కట్టడము గురించి.	1400/-	700.00

ఎ. కృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

27.3.68.

పౌన్నూరు మునిసిపాలిటీ

1965 ఎ. పి. యం. అక్టు 83 సెక్షను క్రింద

నోటిఫికేషను

ప్రజలకు యిందుమూలమున తెలియజేయునదేమనగా, 1965 ఎ. పి. యం. అక్టు 83 సెక్షను క్రింద, పౌన్నూరు మునిసిపల్ కౌన్సిలు 12.2.68 తేది 263 నెంబరు తీర్మానములో 1965 ఎ. పి. యం. అక్టు 114 సెక్షనతో కలిసిన సెక్షన్ 81 క్రింద అడ్వర్టైజుమెంటు పన్ను విధించుటకు ప్రతిపాదించియున్నారు. కౌన్సిలు ఉద్దేశమును మొదట నోటిఫికేషనుగా అక్టు 81 (2) సెక్షను మొదటి ప్రొవిజో క్రింద పబ్లిషు, 15.2.68 తేదీగల ఆంధ్రజ్యోతిలో కౌన్సిలు పరిశీలనకుగాను ప్రచురణ తేదీ నుండి ఒక నెలలోగా ఏవైనా అభ్యంతరములు దాఖలుచేసే నిమిత్తం ప్రకటించడమైనది, సకాలంలో చేరిన అభ్యంతరములు పరిగణించిన మీదట, కౌన్సిలు 20.3.68 తేదిగల 320 నెంబరు తీర్మానములో 1.4.68 నుండి తిరిగి తెలియజేయు వరకు, దిగువజూపిన షెడ్యూలులో పేర్కొన్న వివరముల ప్రకారం అడ్వర్టైజుమెంటు పన్ను విధించుటకు తీర్మానించియున్నారు. అడ్వర్టైజుమెంటు పన్ను విధించుటకు ప్రభుత్వము వారి శాంక్షను 13.12.67 ఎం.ఎస్. 770 నం. మిస్. జి. వో.లో పొందడమైనది.

పౌన్నూరు మునిసిపాలిటీ

టౌనుప్లానింగు డిపార్టుమెంటు - మునిసిపల్ యేరియాలో అడ్వర్టైజుమెంటు పన్ను రేట్లు

(24.7.67 తేదీగల జి. ఓ. ఎం. యస్. 470 ఎం. ఎ. చూడుడు)

వ. నెం.	వివరములు	పన్నుకు పన్ను మొత్తం
1.	భూమిమీద, ఇండ్లు, భవనముల మీద, బోర్డుల మీద, ఫ్రేములపైన, స్థంభముల మీద, కట్టడములు వగైరాల మీద, దీపాలంకరణ కాని ప్రకటనలకు.	
	ఎ) ఒక చదరపు మీటరు పరిమాణము వరకు—	6.00
	బి) ఒక చదరపు మీటరు మించి 2.50 చ. మీ. పరిమాణము వరకు	9.00
	సి) ప్రతి అదనపు 2.50 చ. మీ. స్థలమునకు లేక అందలి భాగమునకు	9.00
2.	ఎడ్లబండ్లలో, గుర్రములలో లేక యితర ఇండుపులతో లాగబడే వాహనముల మీద, మనుష్యులచే పైకిళ్ళు, మరియు మోటారు యితర వాహనములచే లేక ట్రాము కాదుచే మోయబడు దీపాలంకరణ కాని ప్రకటనలకు.	
	ఎ) 5 చ. మీ. పరిమాణము వరకు	36.00
	బి) ప్రతి అదనపు 5 చ. మీ. లేక అంతకు తక్కువ	36.00
3	వాహనములచే మోయబడు దీపాలంకరణ గల ప్రకటనల బోర్డులకు	
	ఎ) 5 చ. మీ. స్థలము వరకు	60.00
	బి) ప్రతి అదనపు 5 చ. మీ. లేక అంతకు తక్కువ	60.00
4	ఇరువైపుల మనుష్యులుండి మోయబడు దీపాలంకరణ కాని ప్రకటన బోర్డులకు.	
	ఎ) ఒక చ. మీ. విస్తీర్ణము మించని ప్రతి బోర్డునకు	9.00
	బి) ఒక చ. మీ. మించి 2.50 చ. మీ. విస్తీర్ణము లోపుగల ప్రతి ఒక బోర్డునకు	15.00
	సి) ప్రతి ఒక బోర్డునకు అదనపు ఒక చ. మీ. లేక అందలి భాగమునకు	6.00
5	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ గల ప్రకటన బోర్డులకు.	
	ఎ) ఒక చ. మీ. విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	12.00
	బి) ఒక చ. మీ. విస్తీర్ణము మించి 2.50 చ. మీ. విస్తీర్ణము లోపుగల ప్రతి ఒక బోర్డునకు	18.00
	సి) ప్రతి అదనపు ఒక చ. మీ. లేక అందలి భాగమునకు	12.00
6	భూమి మీద, ఇండ్లు భవనముల మీద, ఫ్రేములపైన, బోర్డుల మీద, గోడల మీద, కట్టడములు వగైరాల మీద దీపాలంకరణ గల ప్రకటనలు.	
	ఎ) 0.20 చ. మీ. ప్రమాణము వరకు	6.00
	బి) 0.20 చ. మీ. మించి 0.50 చ. మీ. పరిమాణము వరకు	15.00
	సి) 0.50 చ. మీ. మించి 2.50 చ. మీ. పరిమాణము వరకు	18.00
	డి) ప్రతి అదనపు 2.50 చ. మీ. లేక అందలి భాగమునకు	18.00
7	పల్లెటూరు ప్రదేశములలో లాంతర్లు, స్లయిడ్సు ద్వారాగాని ఆ మాదిరి ఏ యితర సాధనముల వలనగాని ప్రజలకు తెలియ ప్రదర్శించబడు ప్రకటనలకు.	
	ఎ) 0.50 చ. మీ. పరిమాణము వరకు	36.00
	బి) 0.50 చ. మీ. మించి 2.50 చ. మీ. పరిమాణము వరకు	36.00
	సి) ప్రతి అదనపు 2.50 చ. మీ. లేక అందలి భాగమునకు	36.00
8	వీధులకు అడ్డముగా పైన ప్రేలాడదీయు దీపాలంకరణ కాని ప్రకటనలకు.	
	ఎ) ఒక చ. మీ. పరిమాణము వరకు గల స్థలానికి	6.00
	బి) ఒక చ. మీ. మించి 2.50 చ. మీ. పరిమాణము వరకు గల స్థలానికి	9.00
	సి) ప్రతి అదనపు 2.50 చ. మీ. లేక అందలి భాగమునకు	9.00

సూచన: అయిదవ 8వ నెంబరు, స్థలానికి అదనంగా వుంటుంది, దానికి సెక్రటరీ నిర్ణయించే స్కేలుకు అనుగుణంగా పన్ను వసూలు చేయబడును.

అడ్వర్టైజుమెంటు పేరు గలిగి "అద్దెకు యివ్వబడును అని వ్రాసి దీపాలంకరణ కాని బోర్డు వుంచుటకు.

	ఎ) ఒక చ. మీ. పరిమాణము గల స్థలమునకు.	3.00
	బి) ఒక చ. మీ. మించి 2.50 చ. మీ. పరిమాణము వరకు గల స్థలమునకు	5.00
	సి) ప్రతి అదనపు 2.50 చ. మీ. లేక అందలి భాగమునకు	5.00
10	పశువుల సంతలు జరుగు ప్రదేశములలో బోర్డులు కాకుండా పశువులు జరుగు ప్రదేశములకు సమీపంగా గ్రామములలో ప్రధానమైన సంతలో ఒకటిన్ని ముఖ్యమైన లాంతరులకు ఒకటిన్ని సహేతుకమైన సైజులో వెలో రెండు బోర్డులు మీదనుండి పిల్లలకు పెంచాద

మాచర్ల సమితిలో సాగు లాయకీ భూమి

140 వేల ఎకరాలను వదిలివెసినట్టు
అభివృద్ధిమండలి సమావేశంలో వెల్లడి

మాచర్ల, మార్చి 31 —

మాచర్ల సమితి ప్రాంతంలో 230 వేల ఎకరాలకు 90 వేల ఎకరాలనే సాగుచేస్తున్నారని, మిగిలిన 140 వేల ఎకరాలలో కనీసం లక్ష ఎకరాలయినా వెంటనే సాగులోకి తేవలెనని మొన్న ఇక్కడ జిల్లా అభివృద్ధిమండలి సమావేశంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ నరసింహారెడ్డి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

రైతులు కృషికి అభివృద్ధిమండలి తగు తోడ్పాటును ఇవ్వడానికి సిద్ధంగా వున్నదని ఆయన వాగ్దానం చేశారు.

గుంటూరు జిల్లా డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షులు కలెక్టరు ఎం. వెంకటరత్నం, సభ్యులు, జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. నాగేశ్వరరావు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు మాచర్ల పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశాలలో పాల్గొని సమితి ప్రాంతాలలో వ్యవసాయ, సహకార, పారిశ్రామికాభివృద్ధికి చెందిన అన్ని సమస్యలు గురించి చర్చలు జరిపారు. వారికి సమితి అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి వి. డి. టి. శ్రీవెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు స్వాగతం పలికారు.

పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు ఘాట్టాడుతూ, మాచర్ల సమితి పీయార్ పథకానికి సిద్ధంగావున్న సిమెంటు రాయి, నాన రాయి మొదలయిన ముడిపదార్థాలను పుష్కలంగా వినియోగించి, పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి బోర్డు ద్వారా సహకరించడానికి తగు వాగ్దానం చేశారు.

ఎలక్ట్రిక్ ఇన్‌స్పెక్టర్ ఇంజనీరు మాట్లాడుతూ, సమితిలో వున్న 30 గ్రామాలలో రెండు గ్రామాలకు మాత్రమే కరెంటు వున్నదని, ఇతర పల్లెలలోనివారు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కావలసినవారు తమ పేరు నమోదు చేసుకొంటే ఆ గ్రామాలలో రైతులు వ్యక్తిగతంగా, కాని, ఉమ్మడిగా కాని, సహకారపద్ధతి కాని, అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి అత్యావశ్యకమని అన్నారు.

సహకారసంఘాల రెజిస్ట్రార్ గ్రేడ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ నారాయణస్వామి సహకారసంఘాల వలన రైతులకు కలిగే ఉపయోగాలను వివరించారు.

స్థానిక ప్రముఖులు సర్వశ్రీ పాటూరి నర్సిరెడ్డి, సర్వేశ్వరరావు, ప్రసన్నాంజనేయులు, కర్నూపాటి కోటయ్య, టి. రామానుజయ్య ప్రభృతులు వివిధ రంగాలలో సమితికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను ముందుంచారు. శాసనసభ్యులు శ్రీ వి. లింగారెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ బొట్టా అప్పినాయుడు మాట్లాడుతూ ఇది పూర్తిగా వెనకబడిన ప్రాంతమైనందున, దీని అభివృద్ధికి ప్రభుత్వమే ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసివున్నారు.

బ్యాళ్ళూరు సమితిలో అభివృద్ధి పథకాలు

బ్యాళ్ళూరు, మార్చి 31 — గుంటూరు జిల్లా వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, భూమి తనఖా బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రారు, జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి తదితరులు సమితి పెద్దలు సమితి అధ్యక్షులు శ్రీ సూతలపాటి హనుమంతరావు, బి. డి. ఓ. పి.ఎస్.బి.వి నరసింహారావుతో కలసి బ్యాళ్ళూరు సమితిలోని కొడుగు, పిండుచెర్ల, అప్పాపేట, పలగిరి గ్రామాలను సందర్శించి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, సహకార సంఘాల అధ్యక్షులు, రైతులతో ఖరీఫ్ పథకం గురించి చర్చించారు.

మార్కాపురం సమితి

మార్కాపురం, మార్చి 31 — ఇటీవల మార్కాపురం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ జంగా రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. నాలుగు అభివృద్ధి పథకాలు ఖరీఫ్‌లో స్థానాలకు శ్రీమతి మూల పల్లమ్మను, శ్రీ నుబ్బ రామిరెడ్డిని పోటీ లేకుండ ఎన్నుకొన్నారు. సమితి పరిధి ఎనుగులదిన్నెపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పడానికి పల్లగొండ జిల్లా మిరియాలగూడెం వాస్తవ్యులు శ్రీ గొలి మహమ్మద్ అప్పు ఇచ్చిన అయిదు వేల రూపాయల్ని స్వీకరించి గ్రామస్థుల సహకారంతో స్థలం సేకరించి ప్రాథమిక కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి తీర్మానించారు.

కోటబొమ్మాళి సమితి

కోటబొమ్మాళి, మార్చి 31 — స్థానిక పంచాయతీసమితి సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ సమితి ప్రెసిడెంట్ శ్రీ బొన్నాన కృష్ణప్పనాయుడు అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యేలకి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి మండలి అధ్యక్షులు, కలెక్టరు శ్రీ వి. అరి. కె. గుప్త జిల్లా పరిషత్తు కార్యదర్శి, విద్య, వ్యవసాయం, పంచాయతీ, తీరప్రాంత శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు హాజరయారు.

సమితివారు శ్రీ కూన రామలింగాలు అయిదవ స్థాయిసంఘం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శ్రీ అమీరు నాయుడు సైరిగాం ఎంపాయితికి, శ్రీ కిమ్మ జగయ్య పేదబమ్మిడి పంచాయతికి, శ్రీ రాపాడ అప్పారావు విశ్వనాథపురం పంచాయతికి సర్పంచులుగా ఎన్నిక కావడంతో వారు సమితి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

సమితిలోని 73 పంచాయతీల రిపోర్టులు జిల్లాకలెక్టరు ఆమోదించారు.

జిల్లా కలెక్టరు ఖరీఫ్ ఎరువుల లభ్యతలను, సమితి సభ్యుల పాత్రను వివరించారు.

తణుకులో శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు సన్మానం

తణుకు, మార్చి 31 — ఇటీవల ఇక్కడి రాయల్ థియేటర్‌లో శ్రీ నరేంద్రనాథ కళాసాహిత్య మండలి ప్రత్యేక సమావేశం శ్రీ సాంగు లక్ష్మీ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. "కళా ప్రపూర్ణ" శ్రీ విశ్వనాథ సత్యనారాయణను సన్మానించడానికి ఈ సభను ఏర్పాటుచేశారు. మండలిపరిషత్ శ్రీ వేదుల సూర్యనారాయణశర్మ స్వాగతం పలికారు. "సాహితీవల్లభ" ఆంధ్రభాష శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు ఆంధ్రసాహిత్య సేవలను కొనియాడుతూ సాహిత్య సభలకు అంతస్తు పేరుతో ఎవయం ప్రోత్సాహకరమైనదని ప్రశంసించారు.

శ్రీ పిల్లంట్రి మార్కండేయశాస్త్రి వందనసమర్పణంతో సభ ముగిసింది.

తుమ్మం, మార్చి 31 — కంకటావుకోటి సిరాడిపంతి జాగ్రదురు శ్రీ తుం దశేశ్వరేంద్ర సరస్వతీ స్వామి శ్రీ ఉమేంద్ర సరస్వతీ ఏప్రిల్ ఎక్కిమిదవ తేది వరకు ఇక్కడ వుంటారని శ్రీ శంకరాచార్య అహ్వాన సంఘం వారు ప్రకటించారు.

"అభినవ సహదేవ"
డా॥ యేకళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశుపైద్య చింతామణి
600 పేజీలు : వెల : రు. 12 లు.
పశువుల పాలిట కల్ప వృక్షము.
పశువ్యాధులకు అతి సరళ కాలం
మందులు మా వద్ద దొరుకును.
కోళ్ళ పరిశ్రమ : వెల : రు. 3.00
క్షీరోత్పత్తి పాలఉత్పత్తి : వెల : రు. 3.00
సహదేవ పశుపైద్య ఫార్మశి,
మారిస్ పేట, తెనాలి.

1968 సంవత్సరంలో మీ అదృష్టం
ఒక బోర్డు కాగితంపై పేరయిక ఒక పుష్పం పేరుతో మీ చిరునామాను వ్రాసి పంపండి. రాబోయే 12 మాసాలలో మీ అదృష్టం ఎలా వుందో, వ్యాపారంలో లాభనష్టాలు, ఉద్యోగంలో ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు జననం వివాహం, మిత్ర సంతోషాలు మొదలయిన వివరాలతో ఏవైనా గ్రహదోషాలుంటే వాటిని పరిహారం చేసుకొనే మార్గాలు తెలియజేస్తాము. మీరు 1.25 పైసలకు (పోస్టేజి అదనం) పంపగలరు. ఒకసారి ప్రయత్నించి చూడండి మీకు తప్పక సత్ఫలితాలుగలవు.
PT. DEV DUTT SHASTRI
Rai Jyotishi A W P No 1
ULLUNDUR CITY



సైకిల్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కొత్త అధ్యక్షుడు శ్రీ జయదేవ్ కపూర్

గుంటూరులో తెలుగు మహాసభల సందర్భంలో మొదటిరోజు సాయంకాలం సమావేశానికి కలా జడ్జి శ్రీ ఎన్ మధుసూదనరావు ప్రారంభోత్సవం చేశారు

కన్నడంలో వేమన పద్యాలు

అనంతపురం రాయల కళా పరిషత్తు వార్షికోత్సవాలలో ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హిందూపురం మార్చి 31 —

కన్నడ భాషలోకి అనువదించిన వేమన పద్యాల గ్రంథాన్ని మొన్న అనంతపురంలో జరిగిన రాయల కళాపరిషత్తు సభలో ఆవిష్కరించారు.

అనంతపురం జిల్లా మడకశిర తాలూకా అమరాపురంలో రాయల కళాపరిషత్తు జరిగిన ప్రథమవార్షికోత్సవాలకు ప్రధానాచార్యులు ఎం. ఎస్. కె. సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. హిందూపురం తెలుగు లెక్చరర్ శ్రీ ఎం. ఎస్. ఎల్. నరసింహారావు రాయలనాటి ప్రజాస్వామ్యం గురించి ఉపన్యసించారు. శ్రీ మువ్వల్ల పుల్లయ్య సీనియర్ కళాగానం చేశారు. కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తూముకుంట భీమసేనరావు ఎండితులను సత్కరించారు.

కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ రూపావతారం నారాయణశర్మ తమ ప్రియకవిత "కడదివయాని" నుంచి కొన్ని పద్యాలను గానంచేశారు. సభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. ఎదురాళ్ళరావు వందన సమర్పణతో నాటి సాహిత్య సభ ముగిసింది.

మరుసటి రోజు ఉదయం శ్రీ అవధానం చంద్రశేఖరశర్మ అష్టావధానం చేశారు. అవధానిని ఉరవకొండ శ్రీ భీమసేనరావు అధ్యక్షత వహించారు. ఈ కిందివారు పృచ్ఛకులుగా వ్యవహరించారు. సర్వశ్రీ ఎస్. ఎ. నారాయణరావు, ఎం. పుల్లయ్య రాజు ఎస్. ఎల్. నరసింహారావు, యోగా నరసింహం, ఆంజనేయులు, రామదాసు శాస్త్రి కె. నాగేశ్వరశర్మ చిదంబరశాస్త్రి శ్రీ మధుసూదనరావు సత్యనారాయణ మిగిలిన కళా పండితుల జీవిత శేషాలను, అవధానాలు చేయగలిగిన అవధానుల ఎట్టి కళను తమ కళాపరిషత్తుకు తెలంగాణా, అనేక అవధాన కార్యక్రమాలను తాము ఏర్పాటుద్వారా జరిపించగలమని అధ్యక్షులు శ్రీ భీమసేనరావు హామీ ఇచ్చారు.

నాయంత్రం సమావేశానికి శ్రీ ఎన్.ఎ. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ కడగోడు అశ్వత్థరావు నాటకాల సేవను శ్రీ రూపావతారం నారాయణశర్మ ఉగ్గిడించారు.

వేమన పద్యాలను కన్నడంలోకి అనువదించిన శ్రీ అశ్వత్థరావు పరిశ్రమించారు. వేమనను కన్నడిగులు, కన్నడ మహాకవి శ్రీ సర్వజ్ఞ కవిని అందరూ పరిచయం చేసి శ్రీ రావు సాహితీ రంగంలో కన్నడిగులకు, ఆంధ్రులకు భేదం లేదని ఋజువు చేశారని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ తమ అభిప్రాయాన్ని ప్రకటించారని శ్రీ రూపావతారం నారాయణశర్మ తెలియచేశారు. శ్రీ రావు తమ కన్నడ వేమన పద్యాల సంపుటిని రాయల కళాపరిషత్తు అధ్యక్షులు శ్రీ తూముకుంట భీమసేనరావుకు అందించి మెచ్చారు.

కన్నడంలో వి వేమన పద్యాల ప్రథమాన్ని ఆవిష్కరిస్తూ "విశ్వదాభిరామ వినుర వేమ అనే మకుటాన్ని ఎత్తి దాలిరామ కెడ వేమ" అని కన్నడులకి అనువదించారని శ్రీ నారాయణరావు తెలిపారు, శ్రీ అశ్వత్థరావుకూడా ప్రసంగించారు.

సభలో శ్రీ కర్రా వెంకటసుబ్రహ్మణ్యం గారికి సన్మానం జరిగినది.

24 వ తేది ఉదయం శ్రీ దేవళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన లలితకళా సమావేశం జరిగింది. శ్రీ సత్యరంగారావు ప్రసంగించారు. శ్రీ ఎన్ వేణుగోపాలరావు అధ్యక్షతన సాంఘికోత్సవ సంఘ సమావేశం జరిగినది. శ్రీ చిత్తరంజన్‌దాస ప్రసంగించారు.

వివాహ మహోత్సవాలు

విజయవాడ మార్చి 31 — బందరు తాలూకా గూడూరు గ్రామవాస్తవ్యులు శ్రీ అనూరి వెంకటాచయ్య ద్వితీయ కుమార్తె దుర్గా నాగేశ్వరరావుకు పామర్రు శ్రీ నివ్వులు శ్రీ కేవణం వెంకటస్వామి ఎకైక పుత్రిక నాగమణికి పామర్రులోని, తృతీయ కుమార్తె వీర వెంకట నరసింహారావుకు తూర్పు చిట్టూరు వాస్తవ్యులు క్షత్రియులు శ్రీ తోటకూర సంగనాయకులు ద్వితీయ పుత్రికకు తూర్పు చిట్టూరులోను ఇటీవల వివాహం వైభవోపేతంగా జరిపించారు. ఎలపురు బంధుమిత్రులు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

పాక్షిం గోర్కి రచనల విశిష్టత

విజయవాడ సభలో ప్రముఖుల వివరణ

విజయవాడ మార్చి 31 — భారతీయ సోవియట్ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన మొన్న నాయంత్రం స్థానిక మాంటిస్సోరి స్కూల్‌లో మాక్సిం గోర్కీ శతజయంత్యుత్సవం జరిగినది. సోవియట్ కాన్సుల్ ప్రెసిడెంటు శ్రీ పి. ఎ. కళ్యాణ్ స్వాగతం పలుకుతూ గోర్కీ శత జయంత్యుత్సవం వాడవాడల జరుపవలసిన అవసరాలను వివరించారు.

సభకు శ్రీ కొమ్మూది లింగరాజు అధ్యక్షత వహిస్తూ గోర్కీ రష్యన్ విప్లవ ఆత్మాన కవి అని, ప్రతి ఉద్యమం వెనుక సాహిత్య ప్రేరణ వుండవలెనని వక్కాణించారు. డాక్టరు జి. వి. కృష్ణరావు సభను ప్రారంభిస్తూ వ్యక్తిగతంగా గొప్ప విజయాలను సాధించిన గోర్కీకి సమాజమే విశ్వవిద్యాలయ లయయని, కాముసమ్మిళిత విద్యార్థులకు సావల్యం కోసం కృషి సల్పిన మహారథుడయితను ప్రస్తుతించకుండా వుండడం కృతఘ్నత అవుతుందని, ఆయన సాహిత్యంలో ఒక సూతన జగత్తు కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు.

శ్రీ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ గోర్కీ నాటకాలు విశ్వజనీనమైనవని, సర్వకాలికమైనవని అని. సామాన్య కార్మికుని కథా నాయకుని చేసిన మొదటి రచయిత ఆయనే నని ఆయన నాటకాలలోని ప్రతి పాత్ర ఉజ్జ్వలమైనదేనని అన్నారు. శ్రీ గోపరాజు సాంబశివరావు ఉన్నవన్నిన్నూ వాస్తవికత, భావుకతతో కూడిన ఉద్దేశికి అయినవి వున్నదని, వ్యంగాత్మకంగా శ్రామిక వర్గానికి చెందిన మానవతావాదం ఆయన రచనలలో ప్రేలుబుకుతుందని, ఆయన సృష్టించిన సామాజిక వ్యవస్థ మార్పునకు రేత్యనూతనమైనదని, కథను మలవడంలో "ట్విస్టు" వుంటుందని, ఉపమానాలు గొప్పవని, ఆయన వలెనే దేశాన్ని మార్చడానికి మనం త్రయితలు పూనుకోవలెనని నుడివారు.

శ్రీ నాగళ్ళగురు ప్రసాదరావు ప్రసంగిస్తూ గోర్కీ రచనలు మనసేనా ఆకర్షిస్తుంటాయని, అవి మనహృదయానికి సంబంధించినవని ఎవో కొద్ది రచనలు న్యూస్ రిపోర్టింగ్"గా వున్నా, అధిక భాగంలో కొత్తరకపు ఖండాలని, మనిషి సాంఘిక జీవి అని ఆయన తొలిగా ఎలుగెత్తి చాటారని, ఆయన వర్ణనలు కనిపాడయినవిగా, వాస్తవిక సత్యవాదిగా వుంటాయని, మాతృత్వాన్ని మూల పోని మలచిన ఆయన స్త్రీ పాత్ర క్రొత్తలకు వారధి వంటి వాడని అభివర్ణించారు.

శ్రీ తుమ్మల వెంకట్రామయ్య మాట్లాడుతూ గోర్కీ కాత్త్విక చింతనను వివరించి, ఆయనకు కాత్త్వియ కవయాలు ఎట్లు మందు మూవువుండేదని, ఆయనకాలివిపవగించుకొని చైతన్యాన్ని ప్రబోధించాడని, ఆయన రచనలతో ప్రపంచమంతా ప్రపంచ మహాకవులు పెక్కిరు మంది వున్నారని అన్నారు.

శ్రీ రెంటాల గోపాలకృష్ణ ప్రసంగిస్తూ రష్యాలో ప్రజా సాహిత్యానికి గోర్కీ ఆద్యుడని, నిశితమైన జీవిత ఎఱికలను, తాత్త్విక దృష్టిని, ఉన్నతస్థాయి చింతన ఆయన సొత్తని చెప్పారు.

సభకు గోర్కీ సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించినవారిని శ్రీ అమ్మమిల్లి పూర్ణచంద్రరావు పరిచయంచేయగా, శ్రీ పంజ మూరి శివరామారావు, శ్రీ కిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతి ఎడుగురిని స్థానిక ప్రముఖులు శ్రీ దుక్కిపాటి వెంకటేశ్వరరావు సన్మానించారు. ఇక్కడ రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు పట్టణంలోని పెక్కుమంది మేధావులు సభకు హాజరయారు. శ్రీ వి. నాగేశ్వర్ కృతజ్ఞతాభివందనంతో సభ జయప్రదంగా ముగిసినది.

మాచర్ల - ఖాజీపేట రైలు మార్గం

నల్లగొండ జిల్లా అభివృద్ధికి శ్రీ జి ఎస్. రెడ్డి సూచన

హైదరాబాదు మార్చి 31 — నల్లగొండజిల్లా అభివృద్ధికి మాచర్లనుంచి ఖాజీపేటవరకు రైలుమార్గం వేయవలసిన అవసరం కలదనివారు మెంబరు సభ్యులు శ్రీ జి ఎస్ రెడ్డి నేడిక్కడ ప్రకటనలో మాట్లాడారు.

తమ ప్రకటనలో శ్రీ రెడ్డి ఇంకా ఈ కింది విధంగా వివరించారు:

"విజయవాడ వైభవాన్ని మున్ముందు కూడా కాపాడడం ఎంతో అవసరం ఈ ఈ విషయాన్ని నాగార్జునసాగరం కార్యకర్తలతో ఇటీవల చర్చించాను

"విజయవాడ కేంద్రంగా మూడు, నాలుగు తాలూకాలతో ప్రత్యేకంగా జిల్లాను ఏర్పాటు చేయాలి నాగార్జునసిద్ధాంతయాత్రిస్థానం దాలి

"ప్రాజెక్టు వలన జరగవలసిన వివిధ గింపులను మత్స్యపరిశ్రమనునెరుకొన్నారు. అందుకు నీటిపట్టు మోటారు రవాణా మొదలైన అధునాతన సౌకర్యాలు లభించాలి.

"కేంద్రప్రభుత్వకార్యాలయ లనుకొన్నింటిని అక్కడకు కార్యకలాపాలు బదిలీచేయాలి. ప్రభుత్వావసరాలు పోను మిగిలిన ప్రాజెక్టు భవనాలను స్థానికప్రజలకు దీర్ఘకాలపు అద్దెకు కావగోరు ఎదకిన అమ్మాలి. ఈ కార్యక్రమాలను నెరవేర్చడానికి కార్యకర్తమైన కమిటీ ఏర్పాటుకావాలి.

"మాచర్లనుంచి ఖాజీపేటకు రెండుమార్గపు అవసరం ఎంతగానో వున్నది. దీనివల్ల నల్లగొండజిల్లా ప్రజలు రాకపోకలు, వ్యాపారానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పంచాయతీలు సమితులు జిల్లా పరిషత్తువారా ప్రజలు రైలుమార్గం అవసరాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తేవాలి.

"ముఖ్య సమస్యల సత్వర పరిష్కారానికి నాగార్జునసాగర్ అయకట్టు ప్రణాళికా ఒక చోట సమావేశం కావాలి. మంత్రులు అహ్వానించి వారితో అన్ని విషయాలు గురించి చర్చలు జరపాలి, కోదాడ సమితి ఉపాధ్యక్షులు శ్రీ గుడుగుంట్ల అప్పయ్య అహ్వాన సంఘం కన్వీనరుగా పనిచేయడానికి అంగీకరించడం ముదావహం. మిగిలిన కార్యకర్తలు, ప్రజలుకూడా కోదాడ వలసింపిగా మనవి చేస్తున్నాను"

ఆకాశవాణి

మంగళవారం, ఏప్రిల్ 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్య సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఉమామహేశ్వరరావు గానం 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితాశాంతి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు 6.00 ఆంగ్లంలో వార్తలు 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 పురాణ కాలక్షేపం, 6.30 చిత్తరంగిణి - సినీగీత సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటకాలు, 7.45 రేడియో వార్తావాహిని, 8.00 లలితసంగీతం 8.30 ఢిల్లీ నుండి రిలే 8.40 ప్రాదేశిక సుగమ సంగీత, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే, 9.30 రేడియోవారకపాఠం 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వలె 7.45 అంజలి 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితాశాంతి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.50 గ్రామస్తుల రేడియోగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 పెళ్ళిబోలు 7.30 వ్రతసీమ, 7.45 రేడియోవార్తావాహిని, 8.00 మీదుకోరిన పాటలు, 8.30 సంగీత దర్శ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోసైకిళ్ళు)

మ॥ 2.00 శాస్త్రీయసంగీత 2.10 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (7.20 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం 9.15 వీణ, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 6.00 పరమసంగీతం 6.15 కార్యక్రమ వివరణ, 6.30 వాద్య సంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.15 జనకానగర్ నాటిక 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

211.[illegible] మీ (1420 కిలోసైకిళ్ళు)

6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 ఆంగ్లంలో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 గాత్రం, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 చిత్రగానం, 8.30 రేడియో న్యూస్ రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

దినపత్రికలలో సినిమాల ప్రకటనలు

బందరులో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మార్చి 31 — స్థానిక సినీ సినీ టిక్కెట్ అడ్వర్టైజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు శ్రీ మిన్నర్వాటాకీసులో ప్రెసిడెంటు శ్రీ కోట రామప్రభ్రం అధ్యక్షతన ఇటీవల సమావేశమై సెన్సార్ సర్టిఫికెట్ మెంటు బోర్డులు, సినిమా పోస్టర్లు అంటించడం తదితర ప్రకటనలకు మునిసిపాలిటీ విధించే పన్నులను ఎగ్జిబిటర్లు భరించలేరని ప్రభుత్వానికి పురపాలక సంఘం కార్యదర్శికి విజ్ఞాపనలు పంపడానికి తీర్మానించారు.

ఏప్రిల్ నెలనుంచి బందరు సినీ ఎగ్జిబిటర్లు అన్నివిధాలైన ప్రకటనలను కలుపుకుంటూ కర్ణయించారు. అందుకు ప్రత్యామ్నాయంగా దిన పత్రికలలో ప్రోగ్రాములు ప్రకటించడానికి తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ బూరగడ్డ వాయునందన రావు ఎగ్జిబిటర్ల పాలక వాదకాలను వివరించారు

పంచాయతీలకు టీచర్ల ప్రవేశం

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కోర్కె

విజయవాడ మార్చి 31 — పంచాయతీ సమితి మూడవ స్థాయి సంఘంలో ఉపాధ్యాయ ప్రతినిధికి తప్పని సరిగా స్థానం కల్పించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్ర ఎలిమెంటరీ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ తీర్మానించారు.

రాష్ట్ర జిల్లా డాయిట్రిక్ట్ కౌన్సిలర్లలో స్థానిక సంస్థల తదితర ఉపాధ్యాయులకు కూడా స్థానాలు కల్పించవలెనని, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికికూడా కమ్యూనల్ రొటేషన్ పద్ధతిలో సభ్యత్వం పొందడానికి అవకాశం కల్పించవలెనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ కౌన్సిల్ తీర్మానించినది.

ప్రాథమిక పాఠశాలలందు హిందీ ఇంగ్లీషుభాషా బోధనలను తప్పనిసరి చేయగలిగిందవలెనని కూడా తీర్మానించారు.

గుంతకల్లులో నాటకాల పోటీలు

గుంతకల్లు మార్చి 31 — తొమ్మిదవనాటకోత్సవదర్శన పోటీలు జూన్ మొదటి వారంలో కళాసమితి రైల్వేఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన జరపడానికి కార్యవర్గం అమోదించినది.

నాటకాలు, నాటికలతో పాటు ఏకపాత్రాభినయాలనుకూడా పోటీలలో చేర్చినట్లు. గుంతకల్లు పట్టణం అన్నిభాషలవారికి కేంద్రంగా వుండడంవల్ల ఈ సంవత్సరం తమిళం, కన్నడక భాషలలో ఏకాంకిక పోటీలను కూడా జరిపించ మన్నట్లు కళాసమితి కార్యదర్శి శ్రీ హెచ్. రామాంజనేయులు తెలిపారు.

ఎంట్రీలు చేరడానికి చివరి రోజు ఏప్రిల్ 20 వ తే

సామర్లకోట మునిసిపాలిటీ

ప్రకటన

ఇందుమూలముగా ప్రజలందరకు ప్రకటించడమనగా ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం లోని సెక్షను 81. (B) మరియు 114, 115, 116, 117, 118, 119లు ప్రకారము 1-4-1968 తేదీమందు సామర్లకోట పురపాలక సంఘమువారు ప్రకటనల పన్ను విధించుటకు ది. 29-12-1967 గల నెం 238 రు తీర్మానములో నిర్ణయించి పదవ నిర్ణయం అందరకు తెలియుటందుకు స్థానికపత్రిక అనగా "ఆంధ్రజ్యోతి"లో 2-2-1968 తేదీ మరియు దండోరా మూలముగాను ఒక నెలవరకు పదవ ప్రకటనలపై అభ్యంతరములు లేక వసూలు ఉన్న పరిధిలకు సంపూర్ణసమ్మతినిచ్చి అని ప్రకటించిరి. అందుపై ఎ అక్షేపణలు రానందున ఈ దిగువ జతపరచిన జాబితాలో పదహరించిన రేట్లు ప్రకారము ది 1.4.1968 తేదీనుండి ప్రకటన పన్ను విధించుటకు నిర్ణయించడమైనది. తే 18-12-1967 నెం. 770 రు. M A. గవర్నమెంటువారి అనుమతి పొందడమైనది.

పన్నును మరియు లైసెన్సు పొందవలసిన వివరములు :- అడ్వర్టైజ్‌మెంటు బిల్లు తము బోర్డులు ప్రకటనలు, భవనముల గోడలపైగాని, భవనములపైగాని, గోడలపైగాని, వాహనములపైగాని, పబ్లిక్ లేక ప్రైవేటు స్థలములు వగైరాలు యందునూగాని, ప్రకటనకు కనిపించుచోటగా బిగించినను, వ్రేలాడదీసినను, అతికించినను, వ్రాయబడినను నన్నుపను మంజూరు నిమిత్తం —

ఈ దిగువ పదహరించిన పబ్లిక్ స్థలములో ప్రకటనను చేయుటకు పన్నును మంజూరు చేయబడును —

1) పిఠాపురం రోడ్డులోని గాంధి విగ్రహం వద్ద.
2) రైల్వేస్టేషను మరియు ప

"సాహిత్యంపై ప్రజలలో అభిమానం పెరగాలి"

గుంటూరులో జరుగుతున్న తెలుగు మహాసభలో డాక్టర్ మూర్తి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 31 — గుంటూరులో జరుగుతున్న తెలుగు మహాసభలు రెండవ రోజు సాయంకాలం శ్రీ పంటపాలెం వెంకటేశ్వరరావు ప్రార్థనతో ప్రారంభమైనాయి. స్థానిక పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు.

"ప్రాచీన కాలం నుంచి ఆంధ్రులకు ఒక విశిష్ట స్థానం ఉంది. మన సంస్కృతి సాహిత్యాలలో మనకి ప్రత్యేకమైన భావ సంపద కూడా ఉంది. ప్రస్తుతం భారత దేశం ఉన్న అత్యంత సమస్యాత్మక పరిస్థితులలో కొట్టాడుతూ ఉన్న మనం ప్రత్యేకించి సంస్కృతికి దోహదం చేయాలి. విశ్వయోగ్యమైన వరవడి నిందారోపణలను మాని తెలుగు సాహిత్యాన్ని, సంస్కృతిని ఇతోధికంగా విస్తరింపచేయవలసి వుంది.

"వంగ, దక్షిణ దేశాలవారికున్న భాషా శ్రద్ధ మనకు లేదు. వారికున్న అధ్యయన, పరిశోధనలు మనకు లేకపోవడమే, క్షేత్రంలో సహాయాన్నిస్తే అభిమానం, మమకారం కలగాలి. అన్నిదీ అది అభివృద్ధి అవుతుంది. విశ్వవిద్యాలయాలలో బోధన భాషగా తెలుగుకు అర్హత ఉన్నది. అయితే అది పత్రికలుగా నిర్వహింపబడడానికి తగిన సూచనలు, విధులు చేయాలి."

తొలుత సభ్యులు, గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వేదోలు హనుమయ్య సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు.

"అన్ని రంగాలలో మాండలిక పేరిన మన గుంటూరులో ఈ మహాసభలు జరగడం మనమూ మన భాషా సూత్రంపల్ల తెలుగు జాతికి గొప్ప అవుతుందే కాని దాని వల్ల మాకు ప్రయోజనం కలుగదు. కవులు సంపదేకాదు, సాహిత్య పోషకులు ఉన్న స్థానాలలో సభలు జరిపి తగిన నిర్ణయాలు చేయాలి కాని ఇక్కడ వచ్చి అనే వాదాలు అప్రస్తుతం కేవలం అయినవి. విదేశాలలో అన్నీ ఆంధ్రులు ప్రవర్తిస్తున్న మాతృదేశాభిమానం ప్రశంసనీయం"

గుర్తించాలని, కనీసయం, శ్రీనాథ పోతనల అనువాదాల ఔచిత్యాన్ని పోదాహరణంగా వివరించారు.

అనంత భావకణుక అనిర్వాచ్యమైన ఆనందంలో కలిగిపోతుందని, కనుకనే "దేశ భాషందు తెలుగు లెస్స" అని శ్రీ కృష్ణదేవరాయలు సార్వజనీనంగా చెప్పారు. ఏకాకి పాత్రోత్సుకులు కూడా ప్రశంసించారని, మధురాతి మధురమైన మన భావనలు అపారభావ రత్నాలున్నాయని అయన పేర్కొన్నారు.

శ్రీ కుందుర్తి ఆంజనేయులు ప్రసంగిస్తూ "సాహిత్యరంగంలో నవకవితా పద్ధతి ఏకాంగం కావడం, అభివృద్ధిచెందుచే వ్యవహారిక భావ అన్ని ప్రక్రియలలో ఏకమొంపొందకపోవడం కవిత్వంలో కొంత అవస్థం జరిగిందని. ప్రజలకు దూరంగా ఉన్న కవిత్వాన్ని వారి దగ్గరకు తీసికొనిపోయే ప్రయత్నమే కవిత్వంలో వ్యావహారికమంటాను. తెలుగు పదికరం, పదిమంది వ్యావహారికంలోనే వున్నాయని, భావం ఎరుగనివారికి హత్తుకొనకపోతే అది అరణ్యరోదనమవుతుందని అన్నారు.

ఇటువంటి పరిణామాలు ఆత్మ పరిశీలన చేసికోవాలని, వ్యావహారిక, గ్రాంథిక వివాదం అవసరమని, భావవ్యక్తికి కొనాలని శ్రీ పురంధర్ల రంగారావు పేర్కొన్నారు.

శ్రీ కొత్త సత్యనారాయణ ప్రసంగిస్తూ సాహిత్యసేవ వ్యాపారం కాదని రాజకీయాలతో సంబంధం లేదని, సాహిత్యం రాజీ స్తుందని శ్రీనివాస, కవుల మాధుర్యాన్ని, రచనా వైశిష్ట్యాలను వివరించారు.

కవులను అదరించినదే దేశం, భావ భాషలపరిణామాలు, కవులు ఉత్తమ రచనలు చేసినవారే భాషాభివృద్ధి జరుగుతుందని శ్రీ కొత్తా సత్యనారాయణ అన్నారు.

శ్రీ కొండవీటి వెంకటకవి తెలుగు వారిలో పరిశోధనం లేకపోవడం చేతనే ఇంత వెనుకబడి వున్నామని అయా కాలపరిస్థితులకనుబట్టి సన్నద్ధులు మంచి విన్నయ్య పరకు కొత్తాలు వెలువడినవని దాటలేని అవకుతులను పడకుండా మంచిని స్వీకరించాలని, కుల, మత, జాతి భేదాలను అతీతంగా కవులు కవితలు చేయాలని సూచించారు.

శ్రీయుతులు అరిపిరాల విశ్వం, గుంటూరు శేషేంద్ర శర్మ, కాంత ప్రభృతులు తెలుగు భాషా ఔచిత్యాలను తెలిపి వారి వారి వినిపించారు.

హైదరాబాద్‌లో జర్నలిస్టుల కాలనీ

ఏప్రిల్ మూడవ తేదీన ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 31 — హైదరాబాద్ లో మూడవ నందు రోడ్డువద్ద ఏర్పాటుచేయనున్న జర్నలిస్టుల కాలనీకి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ మూడవ తేదీ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు శంకుస్థాపన చేస్తారు. రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు.

1960లో ఏర్పాటైన జర్నలిస్టుల కోసం రేడియో హౌసింగ్ సొసైటీ ఈ జర్నలిస్టుల కొరకు నెలకొల్పుతున్నది. 6.3 ఎకరాల పోరంబోకు భూమిని ప్రభుత్వం ఈ సొసైటికి లభ్యం చేసింది. ఈ భూమిని గత వారంలో కిల్డైర్ హౌసింగ్ సొసైటికి అప్పగించారు.

40 మంది సభ్యులకు పాటులను కేటాయించడం జరిగింది. సగం పెట్టుబడి మరికొంత భూమి లభ్యంచేసుకోవాలని సొసైటి సంకల్పించింది.

హైదరాబాద్‌లో పురపాలక సంఘాధ్యక్షుల మండలి వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కీర్తిశేషులు శ్రీ అలపాటి వెంకట్రామయ్య చిత్రపటావిష్కరణ జరిపినప్పటి చిత్రం

క్రోధాభిరామం

సర్కారుజిల్లాల విద్యార్థుల ఆటల పోటీల ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, మార్చి 31 — సర్కారు ఆంధ్ర జిల్లా రీజియన్ పరిధిలో 14 వ ఆటలపోటీలు ఆదివారం నాలుగు రోజులపాటు ఇక్కడ శ్రీ తుని రాజావారి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి. ఆటల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారిణి, ఆటల పోటీల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి సుబ్బమ్మదేవి అధ్యక్షత వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అటల పోటీలను ముఖ్యఅతిథి పెద్దాపురం కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పాలిబల్లా ప్రారంభోత్సవం చేశారు. గెజిటెడ్ ఇన్స్పెక్టరు శ్రీ కాసి పాఠశాల వద్దకాను ఎగురవేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ సుబ్బగుర్ర వెంకటరత్నం స్వాగతం పలికారు. సంఘం కార్యదర్శి శ్రీ కాశీ విశ్వేశ్వరం క్రీడాకారులకు స్వాగతం పలికారు.

ఆటల పోటీలలో శ్రీకాకుళం, ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల నుంచి సుమారు నాలుగువందలమంది క్రీడాకారులు పాల్గొన్నారు. అనివార్య కారణాలవల్ల విశాఖ జిల్లా పాల్గొనలేదు.

ఆటల పోటీలు ముగిసిన సందర్భంగా జరిగిన సమావేశానికి తూర్పుగోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. ఎ. నారాయణస్వామి అధ్యక్షత వహించారు. బహుమతులను శ్రీమతి రమణి నారాయణస్వామి పంచారు.

సంఘం అధ్యక్షులు శ్రీమతి సుబ్బమ్మదేవి, శ్రీ పులుగుర్తి వెంకటరత్నం, శ్రీ కాశీవిశ్వేశ్వరం సభలో మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరత్నం ఆటలపోటీలతో సమావేశం ముగిసింది.

శ్రీ డి. ఎస్. రెడ్డి బంగారు పతకాన్ని క్రీడాకారులకు ఎం. వి. సత్యనారాయణ (కృష్ణా జిల్లా) గెలిచి ఛాంపియన్‌షిప్ సాధించారు. ఆర్ రౌండు స్టోన్ ఛాంపియన్‌షిప్‌ను తూర్పు గోదావరి జిల్లా అల్ రౌండు గేమ్సు ఛాంపియన్‌షిప్‌ను పశ్చిమ గోదావరి జిల్లాలు గెలుచుకొన్నాయి.

ఆటల పోటీల వివరములు

ఫుట్‌బాల్ విన్నర్స్ : తూర్పు గోదావరి, రన్నర్స్ అప్: పశ్చిమ గోదావరి. థాస్కెట్‌బాల్: విన్నర్స్ తూర్పు గోదావరి. రన్నర్స్ : గుంటూరుజిల్లా. కబడ్డీ విన్నర్స్ : కృష్ణా జిల్లా. రన్నర్స్ : పశ్చిమ గోదావరి జిల్లా. వాలీబాల్: విన్నర్స్ : తూర్పు గోదావరి. రన్నర్స్ : పశ్చిమ గోదావరి. బ్యాడ్మింటన్- విన్నర్స్ : పశ్చిమ గోదావరి. రన్నర్స్ : తూర్పు గోదావరి. వాలీబాల్ - విన్నర్స్ : పశ్చిమ గోదావరి. రన్నర్స్ : తూర్పు గోదావరి. కోకో-విన్నర్స్ : పశ్చిమ గోదావరి, రన్నర్స్ : శ్రీకాకుళం జిల్లా.

క్రీడలు

100 మీటర్ల హర్డిల్స్ ఎం. వి. సత్యనారాయణ (కృష్ణా జిల్లా). 100 మీటర్ల పరుగు: డి. హరిబాబు (తూర్పు గోదావరి జిల్లా). 200 మీటర్ల పరుగు. డి. హరిబాబు 400 మీటర్ల పరుగు: వి. భవానీ శంకరం (పశ్చిమ గోదావరి జిల్లా). 800 మీటర్ల పరుగు: వి. సత్యనారాయణ (తూర్పుగోదావరి జిల్లా). లాంగ్ జంప్: ఎం. కె. రవీంద్రనాథ్ (పశ్చిమ గోదావరి జిల్లా). హాప్ స్టెప్ అండ్ జంప్: ఎం. సత్యరాయుడు (తూర్పు గోదావరి జిల్లా). హైజంప్: ఎం. వి. సత్యనారాయణ (కృష్ణా జిల్లా). పోల్ వాల్ట్: కె. సత్యనారాయణమూర్తి (తూర్పు గోదావరి జిల్లా). డిస్కస్ త్రో: ఎం. సాంబశివరావు. (కృష్ణా జిల్లా). జావెలిన్ త్రో: కె. సుబ్బారావు (కృష్ణా జిల్లా). షాట్ పుట్: ఎస్. వీరన్న (శ్రీకాకుళం జిల్లా). 4X 100 మీటర్ల పరుగు: పశ్చిమ గోదావరి జిల్లా.

వచ్చే సంవత్సరం ఈ ఆటలపోటీలను విశాఖ జిల్లాలో జరిపించడానికి నిర్ణయించారు.

తెలుగు టైప్‌రైటరు

హైదరాబాద్, మార్చి 31 — గ్రేట్ కంపెనీ తయారుచేసే తెలుగు టైప్ రైటర్లను అమ్మడానికి టైప్‌రైటర్ ఏజెన్సీస్ (ఇండియా) కంపెనీ ఒకటి ఏజెంటుగా నియమించబడినది.

మొన్న ఇక్కడ కంపెనీ ఆఫీసును ప్రారంభించిన సందర్భంలో శ్రీ ప్రకాశరావు ఈ విషయాన్ని తెలియజేశారు.

హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రిలలో తెలుగు టైపింగ్‌లో శిక్షణ నివ్వడానికి ఏర్పాట్లు చేసినట్టు ఆయన చెప్పారు.

తెనాలి కాలేజీలో క్రీడోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 31 — స్థానిక వి. ఎస్. ఆర్. కళాశాల 17 వ వార్షికోత్సవం సందర్భంగా కాలేజీలో జరిగిన వివిధ ఆటల పోటీలలో ఈ కింది వారు గెలుపొందారు.

బాలురు

వాలీబాల్ : విన్నర్స్: III ఎం. ఏ. పి. రన్నర్స్ : పి. యు. సి. బ్యాడ్మింటన్ : విన్నర్స్ : పి. బి. ఎడ్. రన్నర్స్ : I బి.ఎ. కబడ్డీ : విన్నర్స్: I బి. ఎ. రన్నర్స్: III సి. బి. ఎడ్. కొ-కొ : విన్నర్స్ III ఎం. పి. పి. పి. విన్నర్స్. పి. యు. సి.

క్రీడలు

100 మీటర్ల పరుగు : పి. వి. రామారావు. బి. వి. రెడ్డి 200 మీటర్ల పరుగు : వి. వి. రెడ్డి. పి. వి. రామారావు. 400 మీటర్ల పరుగు: వి. వి. రెడ్డి జి. ఆర్. కె. మూర్తి. 800 మీటర్ల పరుగు : కె. లక్ష్మణరావు. వి. నరసింహారావు. 1500 మీటర్ల పరుగు: కె. లక్ష్మణరావు. జి. ఆర్. కె. మూర్తి.

లాంగ్ జంప్: వి. వి. రెడ్డి, ఎస్. కృష్ణమూర్తి. హైజంప్: కె. వెంకటేశ్వరరావు. హాఫ్ పోల్ వేగ. ట్రిపుల్ జంప్: కె. వెంకటేశ్వరరావు. పి. వి. రామారావు. పోల్ వాల్ట్ : కె. వెంకటేశ్వరరావు. వి. వి. రెడ్డి. షాట్ పుట్: కె. వెంకటేశ్వరరావు. కె. రామ మోహనరావు. డిస్కస్ త్రో : బాలయ్య. కె వెంకటేశ్వరరావు. జావలిన్ : కె. వెంకటేశ్వరరావు. జి. గురవయ్య. హ్యామర్ త్రో : కె. వెంకటేశ్వరావు ఎస్. ఆర్. రెడ్డి.

క్రీడలలో ఛాంపియన్ : శ్రీ కె. వెంకటేశ్వరరావు.

బాలికలు

ఆయా పోటీలలో బాలికలలో ఈ కిందివారు గెలుపొందారు, 80 మీటర్ల పరుగు: కె నీలిమ కుమారి 2. కె నిర్మలాక్షి. షాట్ పుట్: 1. ఎ. వరలక్ష్మి, కె ఉమాలక్ష్మి. డిస్కస్ త్రో: 1. కె కె డి. యూపీ లక్ష్మీబాయి 2. ఇ. సరోజిని. త్రోబాల్: విన్నర్స్: కె. నిర్మలాక్షి. రన్నర్స్ కె ఎల్. మనోరమ. కెప్టెన్ కొయిట్ (డబుల్స్) విన్నర్స్: ఎస్. రజని, కె. నీలకుమారి రన్నర్స్: కె నీలాక్షి. ఎన్. విజయ. (సింగిల్స్) ఇ. సరోజ. రన్నర్స్: టి. జ్యోతికుమారి. క్యాడ్స్ (డబుల్స్): విన్నర్స్: టి. విజయ. సి. పద్మకుమారి, రన్నర్స్: జి. శ్రీలక్ష్మి. ఇ. సరోజ.

హుజూర్ నగర్‌కు నీటి సప్లయి పథకం

ప్రభుత్వంచే ఆరు లక్షల మంజూరు

చిన్నతరహా నీటి వనరుల అభివృద్ధి గురించి నల్గొండ జిల్లా కమిటి సమావేశంలో పరిశీలన

హుజూర్‌నగర్, మార్చి 31 — నల్లగొండజిల్లా అభివృద్ధి సంఘం సమావేశం గత మంగళవారం జిల్లాకలెక్టరు శ్రీ ఎం. చంద్రమౌళిరెడ్డి అధ్యక్షతన హుజూర్‌నగర్‌లో జరిగింది.

సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. విశ్వనాథం జిల్లా అభివృద్ధి సంఘ అధ్యక్షులు శ్రీ యం. చంద్రమౌళి రెడ్డిని జిల్లా ఎదుట్లు అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డిని ఆహ్వానించారు. జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. చిన్నతరహా వనరుల సద్వినియోగానికి పథకాలు కొరగా బాటిని వేటేలించి తగు చర్యలు గైకొనడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కలెక్టరు ఆదేశించారు.

మొదటగా కృష్ణా నుంచి గణపవరానికి గల కాలవ మరమ్మతులకై కొరగా, ప్రణాళిక మిదిన మరమ్మతులు చేయవలసినవి తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలు అడగి తెలిపారు.

యూనివర్శిటీ ప్రొఫెసర్ అయ్యంగార్ రైతులు బాండులు వ్రాసివ్వని కారణ కాలువ ప్రారంభించడానికి అంగీకరించరాదు.

హుజూర్ నగర్ వద్దకానికి ఆరు లక్షల రూపాయల వ్యయంతో నీటి సరఫరా పథకం ప్రతిపాదించే మంత్రాలు చేయడమైనది. అట్టి పనులు పాగరు కాలువనుంచి నీటి సరఫరాకై అభ్యర్థించగా పెద్ద బావులు త్రవ్వి శ్రమంగా పథకాన్ని అమలు పరచడం సమంజసమని తెలిపారు.

సహకార సంఘాల ఆధ్వర్యంతో పేరేచెర్ల యాకారాళ్ళ గ్రామాలలో ఎదుట్ల దినాలు స్థాపించడానికి అంగీకరించారు.

మే మాసం 15 వరకు ఎదుట్లను రైతులు అమ్మ పరపరా చేయడానికి తగు ఆదేశాలిచ్చారు.

పోటాయో, పత్తి వ్యాప్తి గురించి పత్రికలు అలుగా, త్రమమే తగు చర్యలు తీసుకోవడానికి జిల్లా హెల్త్ ఆఫీసరు, హెల్త్ సెంటరు డాక్టరుని కలక్టరు ఆదేశించారు.

సాగరు ఆయకట్టు కింకలేని గ్రామాలకు విద్యుత్తుకి విద్యుత్ ఇచ్చేటట్టు గురించి పత్రికలు అభ్యర్థించగా ఆయా అధికారులతో చర్చించిన పిమ్మట తగు నిర్ణయం గైకొనవలసినదని హామీనిచ్చారు.

గ్రామాలలో మందిపిటి కొరత నివారణకై పశువుల కేటాయింపును సమితి అధ్యక్షులు కోరగా, గ్రాము పంచాయతీలు తమ పశువులు మందిని బావిలు పూడికకై అప్పగించుటకు అనుమతి నిచ్చారు. అక్కడ స్త్రీమతి లేని పంచాయతీలకు కేటాయించ వలసినదని, 3000/- మంది అప్పుచేయడానికి తగిన సూచించారు.

వ్యవసాయం చిన్న నీటి వనరులు, విద్యుత్ శక్తి, పాఠశాల భవనాలు, యిరవ అంశాలపై సమితి సభ్యులతో ఇష్టాగోష్ఠి జరిగింది.

గ్రామీణ పరిసరి, అభిప్రాయ భేదాలను విడనాడి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించి జిల్లా అభివృద్ధికై కృషి సల్పవలసిందిగా జిల్లాకలెక్టరు శ్రీ యం. చంద్రమౌళి రెడ్డి సభ్యులకు విజ్ఞప్తిచేశారు. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. విశ్వనాథం కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

శ్రీ యేడిద సిద్ధాంతి వాస్తుశాస్త్ర పరిజ్ఞానం

హైదరాబాద్ సన్మాన సభలో ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్, మార్చి 31. మొన్న ఇక్కడి బేగంపేటలోగల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల రామలింగరాజు గృహంవద్ద జరిగిన సభలో సువర్ణపద్మ అగ్రహారం, దైవజ్ఞుడు యేడిద సిద్ధాంతి అనే శ్రీ వర్ధిత అవధానాయణవారి శాసనం కొత్తగా వ్రాసిన "శ్రీ అవధానాయణశాసనం" గ్రంథాన్ని మంత్రి శ్రీ రామలింగరాజుకు కృతి విద్వాంసులు.

సభకు తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ రాజా సత్యవాయి కృష్ణరాజు బహుదూరు అధ్యక్షత వహిస్తూ, శ్రీ యేడిద సిద్ధాంతి అనే శ్రీ వర్ధితుడు